ప్రజాశక్తి
ఆదివారం 29 జనవరి 2023 8 పేజీలు

ప్రకాశం

బాపట్ల


టిప్పర్, సబ్‌కలెక్టర్ కారు ఢీకొన్న దృశ్యం

టిప్పర్‌ను ఢీన్న సబ్‌కలెక్టర్ కారు

- మార్కాపురం సబ్ కలెక్టర్ మాధవన్‌తో సహా ముగ్గురికి గాయాలు
- డ్రైవర్ పరిస్థితి విషమం

3లో

రేషన్‌లో 'చిరు ధాన్యాలు'

- కార్డుకు 2 కిలోలు చొప్పున జొన్నలు, రాగులు అందజేత
- బియ్యం తిరిగి వెనక్కి ఇస్తుండటంతోనే ప్రభుత్వ నిర్ణయం
- సేకరణకు కసరత్తు చేపట్టిన పౌరసరఫరాల శాఖ అధికారులు

ప్రజాశక్తి-ఒంగోలు బ్యూరో

రేషన్ సరుకుల్లో ఇక నుంచి చిరుధాన్యాలను అందించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. దశలవారీగా ఈ కార్యక్రమాన్ని అమలు చేస్తున్నారు. ఈ పాటికే పౌరసరఫరాల శాఖ అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. రాగులు, జొన్నలను సేకరించి కార్డుదారులకు అందజేయాలని సూచించారు. జిల్లాలో రాగులు, జొన్నలు పంటలు పెద్దగా పండటం లేదు. ఇతర జిల్లాల నుంచి సేకరించేందుకు అధికారులు కసరత్తు చేస్తున్నారు. బాపట్ల జిల్లాలో ఈ పాటికే వీటిని అధికారులు సేకరించే పనిలో ఉన్నారు. ప్రకాశం జిల్లాలోనూ త్వరలో చిరుధాన్యాలను సేకరించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు డిఎస్‌ఒ తెలిపారు. ఇప్పటివరకూ కార్డులో ఉన్న వారికి ఒక్కొక్కరికి ఐదు కిలోలు చొపున బియ్యం ఇస్తున్నారు. కొత్తగా మొబైల్ డిస్పెన్సింగ్ యూనిట్ల ద్వారా వీధుల్లోకి వచ్చే ఇస్తున్నారు. పేదలకు ఇచ్చే బియ్యం తినడానికి అనుకూలంగా లేవు. టిఫిన్లకు.. ఇతర అవసరాలకు వాడుకుంటున్నారు. ఈ బియ్యాన్ని ఉపయోగించుకోని వారు తిరిగి వాహనాల వద్దనే డీలర్లకు ఇస్తున్నారు. బియ్యం బదులు డబ్బులు తీసుకుంటున్నారు. దీంతో ఈ బియ్యం భారీగా మిగులుతున్నాయి. ప్రభుత్వం దృష్టిలో వీటిని పేదలకు అందజేసినట్లు రికార్డుల్లో ఉంటుంది. ఎందుకంటే పక్కాగా మిషన్లలో వేలిముద్ర వేశాకే ఇస్తున్నారు. కిలోకు రూ.10 చొప్పున డీలర్లు ఇస్తున్నారు. వీటిని మిల్లులకు రూ.15కు విక్రయిస్తున్నారు. మిల్లర్లు వీటిని ఇతర ప్రాంతాలకు తరలించడం, వాటినే రీసైక్లింగు చేయడం, పాలిష్ చేసి మార్కెట్‌లో సాధారణ రకాలతో కలిపి అమ్మడంవంటి అక్రమ కార్యకలాపాలు చేస్తున్నారు. ఎవరు అధికారంలో ఉంటే ఆ పార్టీ నేతలే 2లో


రథోత్సవంలో పాల్గొన్న భక్త జనం

'తిరుమల'ను తలపించిన మార్కాపురం

- అంగరంగ వైభవంగా రథసప్తమి వేడుకలు
- వేలాదిగా పాల్గొన్న జనం
- హాజరైన మంత్రి సురేష్, ఎమ్మెల్యేలు నాగార్జునరెడ్డి, అన్నా రాంబాబు

ప్రజాశక్తి-మార్కాపురం

రాష్ట్రంలో రథసప్తమి వేడుకలు తిరుమల తరువాత మార్కాపురంలో మాత్రమే అత్యంత వైభవంగా జరుగుతాయి. శనివారం మార్కాపురంలోని నిర్వహించిన రథసప్తమి వేడుకలు తిరుమలను తలపించాయి. వేలాదిగా జనం పాల్గొన్నారు. శ్రీలక్ష్మి చెన్నకేశవస్వామి దేవస్థానం ట్రస్ట్‌బోర్డు చైర్మన్ పెనుగొండ కేశవరావు, వెండి రథం సేవా సంఘం అధ్యక్షులు యక్కలి కాశీవిశ్వనాథం, ఆలయ కార్యనిర్వహణాధికారి గొలమారి శ్రీనివాసరెడ్డిలు ఏర్పాట్లు పర్యవేక్షింగా ఆలయ ప్రధాన అర్చకులు శ్రీపతి అప్పనాచార్యులు స్వామివార్లను ప్రత్యేకంగా అలంకరించి సప్త వాహనాలపై ఊరేగింపు నిర్వహించారు. శనివారం ఉదయం ఆరు గంటలకు సూర్యప్రభ వాహనంతో రథసప్తమి వేడుకలు ప్రారంభమయ్యాయి. శేష వాహనం, గరుడ వాహనం, హనుమంత వాహనం, చక్రస్నానం, కల్పవృక్ష వాహనం, రజిత రథోత్సవం, చంద్రవాహనంతో ఉత్సవాలు ముగిశాయి. రథసప్తమి వేడుకల్లో వెండి రథంపై 5లో

వెండి రథంపై కొలువుదీరిన చెన్నకేశవుడు

విద్యార్థులతో మాట్లాడుతున్న చలసాని శ్రీనివాస్

ప్రత్యేక హోదా కోసం విద్యార్థులు పోరాడాలి

ప్రత్యేక హోదా సాధన సమితి రాష్ట్ర కన్వీనర్ చలసాని శ్రీనివాస్

ప్రజాశక్తి అద్దంకి

ప్రత్యేక హోదా, విభజన హామీల సాధన కోసం విద్యార్థులు పోరాడాలని ప్రత్యేక హోదా సాధన సమితి రాష్ట్ర కన్వీనర్ చలసాని శ్రీనివాస్ పిలుపునిచ్చారు. విద్యార్థి, యువజన సంఘాలు, ప్రత్యేక హోదా సాధన సమితి నిర్వహిస్తున్న సమర యాత్ర శనివారం అద్దంకి పట్టణానికి చేరింది. ఈ సందర్భంగా చలసాని శ్రీనివాస్, సిపిఎం జిల్లా కార్యదర్శి సిహెచ్. గంగయ్య స్థానికంగా ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం సాధన జూనియర్ కళాశాలలో ఎస్ఎఫ్ఐ బాపట్ల జిల్లా అధ్యక్షుడు పి.మనోజ్ కుమార్ అధ్యక్షతన నిర్వహించిన సభలో మాట్లాడారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని విభజించి కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రజలకు అన్యాయం చేసిందన్నారు. రాష్ట్ర అభివద్ధి కోసం ప్రత్యేక హోదా ఇస్తామని హామీ ఇచ్చి అమలు చేయకుండా బిజెపి రాష్ట్రానికి దగా చేసినట్లు తెలిపారు. రాష్ట్రానికి జరిగిన అన్యాయం గురించి విద్యార్థులు, యువత ప్రశ్నించాలన్నారు. ప్రత్యేక హోదా వస్తే పరిశ్రమల వచ్చి రాష్ట్రం అభివద్ధి చెందుతుందని తెలిపారు. చదువుకున్న విద్యార్థులు సొంతంగా చిన్న పరిశ్రమలు పెట్టుకోవడానికి అవకాశాలు ఏర్పడతాయన్నారు. ఇంతటి ప్రాముఖ్యత ఉన్న ప్రత్యేక హోదాను రాష్ట్రానికి ఇవ్వకుండా బిజెపి చేస్తున్న అన్యాయాన్ని అడగకుండా రాష్ట్రంలోని అధికార పార్టీ నిర్లక్ష్యంగా ఉందన్నారు. నాడు ప్రతిపక్షంలో ఉన్నప్పుడు పాదయాత్ర సందర్భంగా 25 మంది ఎంపీలను గెలిపిస్తే ప్రత్యేక హెూదా సాధిస్తానని ప్రతి ఊరిలో చెప్పిన మాటలు నేడు అధికారం వచ్చాక ఏమయ్యాయని ప్రశ్నించారు. ఇటువంటి అవకాశవాద రాజకీయ పార్టీల్ని ప్రశ్నించాలని విద్యార్థులకు సూచించారు ఎస్ఎఫ్ఐ, ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు కె.ప్రసన్నకుమార్, జాన్సన్‌బాబు మాట్లాడుతూ ఈ నెల 25 నుండి హిందూపురంలో ప్రారంభమైన యాత్ర ఫిబ్రవరి 4వ తేదీన ఇచ్ఛాపురంలో ముగుస్తుందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వం ఇస్తానన్న ప్రత్యేక హోదా గురించి అడగకుండా రాష్ట్ర ప్రయోజనాలు పక్కనపెట్టిందన్నారు. కేంద్రం చేస్తున్న ప్రజావ్యతిరేక చట్టాలన్నిటికీ మద్దతునిస్తోందని పేర్కొన్నారు. 2లో

రేషన్‌లో 'చిరు ధాన్యాలు'

(మొదటిపేజీ తరువాయి)

ఈ దందాలను నిర్వహిస్తుంటారు. ఇప్పుడూ ఇదే జరుగుతోంది. ఇవన్నీ ప్రభుత్వం దృష్టిలో ఉన్నాయి. కారణాలేమైనా బియ్యం వాటాను తగ్గించి చిరుధాన్యాలను ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఆరోగ్యశాఖ, ఐసీడిఎస్ నిర్వహించిన సర్వేల్లో గర్భిణీస్త్రీలలో ఎక్కువశాతం మందికి పౌష్టికాహార లోపం వల్ల రక్తహీనతలు, బలహీనతలు వంటివి ఉన్నాయని గుర్తించారు. దీంతో చిరుధాన్యాలను అందిస్తే ఈ సమస్యలు తీరతాయని నిపుణులు సూచిస్తున్నారు. ఏదేమైనా ఆహారపు అలవాట్లు మారాయి. ఇప్పుడు మధుమేహ వ్యాధిగ్రస్తులు జొన్నరొట్టెలు, రాగిరొట్టెలు, గోధుమ రొట్టెలు, ఉప్మా వంటి ఆహారాలకు అలవాటు పడుతున్నారు. వీటికే ఇప్పుడు డిమాండు కూడా పెరిగింది. రోడ్ల పక్కన పెట్టే పుల్కాబండ్ల వద్దనే రొట్టె పది రూపాయలు అమ్ముతున్నారు. అంటే వీటికి ఎంత ప్రాధాన్యత పెరిగిందో చెప్పాల్సిన అవసరం లేదు. ఇక ప్రజల్లోనూ వీటిపై అవగాహన పెరిగింది. బియ్యంతో పాటు దాన్నుంచి తయారుచేసిన వాటిని తింటే నష్టమనే భావనలోకి వచ్చేశారు. రాత్రిపూట అన్నం తినేవాళ్ల సంఖ్య కూడా తగ్గుతోంది. 50 ఏళ్లు దాటిన వాళ్లు ఎక్కువశాతం మంది రాత్రిపూట రైస్ తీసుకోవడం తగ్గించారు. చిరుధాన్యాలతో తయారుచేసిన పధార్దాలనే తింటున్నారు. ఇప్పుడు పౌరసరఫరాలశాఖ ద్వారా అందించే రాగులు, జొన్నలకు మంచి గిరాకీ ఉంటుంది. వీటిని ఏదో రకంగా వాడుకుంటే ఆరోగ్య సమస్యలూ తీరతాయి. తిండి విషయాల్లో మళ్లీ పాత రోజులకు పోతున్నారు. జిల్లాలో ప్రస్తుతం 6,59,576 కార్డుదారులకు బియ్యం అందిస్తున్నారు. ఇక నుంచి రానున్న రోజుల్లో కార్డుకు నాలుగు కేజీలు బియ్యం తగ్గించి రాగులు, జొన్నలు ఇస్తారు. వీటిని కూడా కిలో రూపాయలకే ఇస్తారు. జిల్లాలో రాగులు, జొన్నలు గతంలో బాగా పండేవి. ఇప్పుడు పంట తగ్గించారు. మళ్లీ సాగు పెంచాల్సి ఉంది. వరికి ప్రత్యామ్నాయంగా వీటిని వ్యవసాయశాఖ ప్రోత్సహించాలి. అప్పటి దాకా బయట జిల్లాల నుంచే వీటిని సేకరించాలని అధికారులు ఆలోచిస్తున్నారు.

ప్రత్యేక హోదా కోసం విద్యార్థులు పోరాడాలి

(మొదటిపేజీ తరువాయి)

కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేస్తానన్న విశ్వవిద్యాలయాల గురించి మాట్లాడటం లేదన్నారు. వెసిపి ఇప్పటికైనా రాష్ట్ర ప్రయోజనాలు గుర్తించి.. ప్రత్యేక హోదా, విభజన హామీల సాధన కోసం కేంద్ర ప్రభుత్వంతో పోరాడాలని డిమాండ్ చేశారు. ప్రతిపక్ష పార్టీగా ఉన్న టిడిపి కూడా ప్రత్యేక హోదా గురించి మాట్లాడటం లేదన్నారు. యువగళం పేరుతో రాజకీయాల కోసం చేస్తున్నటువంటి పాదయాత్రల వల్ల ఉపయోగం ఏమిటని ప్రశ్నించారు. రాష్ట్ర అభివద్ధి కోసం, రాష్ట్ర భవిష్యత్తు కోసం పాదయాత్ర నిర్వహించాలని తెలిపారు. రాష్ట్ర యాత్ర బందంలో ఏఐవైఎఫ్ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు లెనిన్‌బాబు, రాజేంద్ర, డివైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు రాము, పిడిఎస్‌యు రాష్ట్ర కార్యదర్శి భాస్కర్, ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి శివారెడ్డి, అల్లూరి సీతారామరాజు మేనల్లుడు నరసింహారాజు, సిపిఐ బాపట్ల జిల్లా కార్యదర్శి సింగరకొండ, అభ్యుదయ వాది అన్నంనేని వెంకట్రావు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు తంగరాల వెంకటేశ్వర్లు జనవిజ్ఞాన వేదిక నాయకులు కె.రఘుచంద్, ప్రజాసంఘాల నాయకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సంతమాగులూరు చేరిన బస్సు యాత్ర

సంతమాగులూరు: ప్రత్యేక హెూదా, విభజన హామీల సాధన కోసం ఈ నెల 25వ తేదీన అనంతపురంలో యువజన విద్యార్థి సంఘాలు చేపట్టిన బస్సు యాత్ర, శనివారం సంతమాగులూరు బస్టాండ్ సెంటర్‌కు చేరుకుంది. ఈ సందర్భంగా విద్యార్థి సంఘాల నేతలు మాట్లాడుతూ విభజన హామీలు సాధించడంలో జగన్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని విమర్శించారు. ప్రత్యేక హోదా కోసం అఠ,రూ పోరాడాల్సిన అవసరం ఉందని తెలిపారు.

పేదల సంక్షేమమే ధ్యేయం : ఎమ్మెల్యే

ప్రజాశక్తి- సంతనూతలపాడు రూరల్

పేదల సంక్షేమమే లక్ష్యంగా రాష్ట్ర ముఖముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి పాలన సాగిస్తున్నట్లు ఎమ్మెల్యే టిజెఆర్.సుధాకబాబు తెలిపారు. ఒంగోలు నగర కార్పొరేషన్ పరిధిలోని పేర్నమిట్ట 42వ డివిజన్‌లో గడపగడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే టిజెఆర్.సుధాకబాబు గడప గడపకూ తిరిగి ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు గురించి ప్రజలకు వివరించారు. అదేవిధంగా ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి మండల కన్వీనర్ దుంపా చెంచిరెడ్డి, జడ్‌పిటిసి దుంపా రమణమ్మ, 42వ డివిజన్ కార్పొరేటర్ నూకతోటి మస్తానమ్మ వైసిపి నాయకులు నూకతోటి ఈశ్వరరావు, కత్తినేని విజయభాస్కర్ రెడ్డి, సొసైటీ అధ్యక్షుడు కత్తినేని చెంచురామిరెడ్డి, దుంపా యలమందరెడ్డి, 40వ డివిజన్ కార్పొరేటర్ తేళ్ళ చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

స్థానికులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే సుధాకర్‌బాబు

గృహ నిర్మాణాలు పూర్తి చేయాలి : ఎంపిడిఒ

ప్రజాశక్తి - పంగులూరు

జగనన్న కాలనీల గృహ నిర్మాణాలను త్వరగతిన పూర్తి చేసేందుకు అందరూ కృషి చేయాలని ఎంపిడిఒ రమణమూర్తి తెలిపారు. గృహ నిర్మాణంలో వెనుకబడిన వారికి డి ఆర్‌డిఎ ద్వారా రూ. 35 వేలు బ్యాంకు రుణం ఇచ్చేందుకు కషి చేయాలని కోరారు. గత డిసెంబర్ నుంచి ఇప్పటివరకు ,ఎవరెవరు ఇళ్ల నిర్మాణంలో వెనకబడి ఉన్నారో గుర్తించాలన్నారు. వారికి తక్షణమే బ్యాంకు ద్వారా రుణాలు అందించేందుకు కషి చేయాలన్నారు. గృహ నిర్మాణాలు వేగవంతంగా జరిగేందుకు ప్రతి ఒక్కరూ కషి చేయాలన్నారు. మండలంలో ఇప్పటివరకు 55 మంది లబ్ధిదారులకు డిఆర్‌డిఎ ద్వారా రూ.35 వేల రూపాయలు రుణాలు అందజేసినట్లు ఎపిఎం జ్యోతి ప్రసాద్ తెలిపారు. మరో 306 మంది లబ్ధిదారులకు రుణాలు అందాల్సి ఉందన్నారు. వివిఎల ద్వారా లబ్ధిదారులకు అవగాహన కలిగించి గృహ నిర్మాణాలు త్వరగా జరిగేట్టు కషి చేస్తామన్నారు. పేదరికంలో ఉన్న జగనన్న కాలనీ లబ్ధిదారులకు గుర్తిస్తున్నట్లు తెలిపారు. వారందరికీ వెలుగు ద్వారా రుణ సౌకర్యం కల్పించే అవకాశం కల్పిస్తున్నట్లు హౌసింగ్ జెఇ కిషోర్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో వెలుగు వివిఎలు హౌసింగ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎంపిడిఒ రమణమూర్తి

అంగన్‌వాడీ కేంద్రాల్లో పరిశీలన

భట్టిప్రోలు : మండల పరిధిలోని ఐలవరం గ్రామంలోనున్న కంబైన్డ్ అంగన్వాడీ కేంద్రాలను సెక్టార్ సూపరవైజర్ ఫజరున్నిసా శనివారం పరిశీలించారు.గత కొన్నేళ్లుగా భట్టిప్రోలు సెక్టార్ పరిధిలో ఇన్‌ఛార్జి సూపర్‌వైజర్లు విధులు నిర్వహిస్తున్నారు. ఇటీవల భట్టిప్రోలు సూపర్ వైజర్‌గా ఫజరున్నిసా విధుల్లో చేరారు. అందులో భాగంగా ఆమె అంగన్‌వాడీ కేంద్రాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పలు రికార్డులు, పిల్లల హాజరు, సరుకుల నిల్వలు తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీలు రత్నకుమారి, రూప,శివ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు ఆటల పోటీలు

వేటపాలెం: స్థానిక సెయింట్ ఆన్స్ ఇంజినీరింగ్ కళాశాలలో ఐఇటిఇ ఆధ్వర్యంలో విద్యార్థులకు వివిధ కేటగిరిల ఫోటీలు నిర్వహించినట్లు సెక్రటరీ వనమా రామకృష్ణరావు శనివారం ఓ ప్రకటనలో తెలిపారు.ది ఇనిస్టిట్యూషన్ ఆఫ్ ఎలక్ట్రానిక్స్ అండ్ టెలికమ్యూనికేషన్స్ ఇంజినీరింగ్ స్టూడెంట్ చాప్టర్ ఆధ్వర్యంలో టెక్‌క్రాంతి-2023 సవందర్భంగా ఈ పోటీలు నిర్వహించినట్లు ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ శ్రీమంతుల లక్ష్మణరావు, ఇన్‌ఛార్జి ప్రిన్సిపాల్ కె.జగదీశ్‌బాబు, డివిఎన్.సుకన్య తదితరలు పాల్గొన్నారు. .

డిపాజిట్ ఇవ్వలేదని బాధితుడి ఆవేదన

భట్టిప్రోలు : భట్టిప్రోలు గ్రామ పంచాయతీలోని కూరగాయల మార్కెట్‌లో రెండు దుకాణాలకు రూ.10 వేల డిజిపాట్ చెల్లించి వేలం పాటలో దక్కించకున్నప్పటికీ ఇంత వరకూ తనకు దుకాణాలు అప్పగించలేదని అద్దేపల్లి కి చెందిన వేల్పూరి బలసుబ్రణ్యం వాపోతున్నాడు. కనీసం తాను చెల్లించిన డిపాజిట్ కూడా తిరిగి ఇవ్వలేదని తెలిపారు. కరోనా కారణంగా దుకాణాలు తెరవలేదని, తన డిపాజిట్ తిరిగి ఇవ్వాలని అనేకసార్లు కార్యదర్శికి వినతి పత్రాలు కూడా అందజేసిన ఫలితం లేకుండా పోయిందని తెలిపారు. ఈ విషయాన్ని మంత్రి నాగార్జున దష్టికి తీసుకువెళ్ల గా డిపాజిట్ తిరిగి ఇవ్వాలని మంత్రి సంబంధిత పంచాయతీ అధికారులకు సూచించినట్లు తెలిపారు. అయినప్పటికీ ప్రయోజనం లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నేపత్యంలో తాను ఖాళీగా ఉన్న రెండు దుకాణాలు సర్పంచి అనుమతితో అద్దె ప్రాతిపదికన వినియోగించుకుంటున్నట్లు తెలిపారు. తాను ఎవరికీ చెప్పకుండా షాపులు ఆక్రమించానని చెప్పడంలో వాస్తవం లేదన్నారు.

ఉత్సాహంగా ఆటల పోటీలు

ప్రజాశక్తి- వేటపాలెం

వేటపాలెంలోని ఎంజెఆర్ ఇంగ్లీషు మీడియం స్కూల్‌లో విద్యా విద్యా సంస్థల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అంతర్ పాఠశాలల ఆటల పోటీలు ఉత్సహంగా సాగుతున్నాయి. శనివారం నిర్వహించిన త్రోబాల్ సీనియర్స్ విభాగం పోటీల్లో ఎంజెఆర్ పాఠశాల విద్యార్థులు విజయం సాధించారు. వాలీబాల్ పోటీల్లో ఎన్‌పిఆర్ పాఠశాల విద్యార్థులు విజయం సాధించారు. కబడ్డీ జూనియర్స్ , సబ్‌జూనియర్ విభాగాల్లో ఎంజెఆర్ పాఠశాల విద్యార్థులు విజయం సాధించారు. విజేతలను విద్యా విద్యాసంస్థల పాఠశాల ప్రిన్సిపాల్ రాధాకుమారి, పాఠశాల చైర్మన్ ప్రకాశరావు, డైరెక్టర్ తులసికష్ణ ,విద్యా మెగా జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ సుభాని, ప్రిన్సిపల్. ఆలీ, నరసింహారావు, పాఠశాఆల ఉపాధ్యాయులు తదితరులు అభినంనదించారు.

నోటీసు
అండర్ ఆర్డర్ 22రూల్ 4 ఆఫ్ సి.పి.సి.,
మహారాజశ్రీ చీరాల సీనియర్ సివిల్ జడ్జి వారి
కోర్టులో
ఐ.ఎ.నెం : 341/2020
ఇన్
ఓ.యస్.నెం : 155/2010
రామనాథం మల్లిఖార్జునరావు ... పిటీషనర్
మరియు
మారం వెంకయ్య (లేటు) మరియు యితరులు
... రెస్పాండెంట్స్
ఆర్3) మారం కిరణ్‌కుమార్, తండ్రి (లేటు) వెంకయ్య, 36 సంవత్సరముల వయస్సు, ఉద్యోగము, నివాసము, బేస్తపాలెం, చీరాల మునిసిపాలిటి
పై నెంబరు పిటీషన్‌లో మిమ్ములను మారం వెంకయ్య వారసులుగా దావాలో చేర్చమని ఎల్.ఆర్.పిటీషన్ వేయగా సదరు పిటీషన్‌లో మీరు నోటీసులు తీసుకోనకుండా కాలాపయన చేయుచున్న ందువలన మీకు ఇందువిషయమై ఆక్షేపణలున్న 2023 సంవత్సరము ఫిబ్రవరి నెల 10వ తారీఖున పగలు 10.30 గంటలకు ఖద్దునగాని, వకీలు ద్వారా గాని పై కోర్టులో హాజరై కోర్టు వారితో మనవి చేసుకోవలసనిది. లేని యెడల సదరు విషయమై నీ పరోక్షమున విచారించి తీర్మానము చేయుదురని తెలియజేయడమైనది.
// కోర్టు వారి అనుమతితో //
స్థలం : చీరాల గుంటుపల్లి శ్రీనివాసులు
తేది : 25-01-2023 న్యాయవాది,చీరాల

నోటీసు
అండర్ ఆర్డర్ 22రూల్ 4 ఆఫ్ సి.పి.సి.,
మహారాజశ్రీ చీరాల సీనియర్ సివిల్ జడ్జి వారి
కోర్టులో
ఐ.ఎ.నెం : 342/2020
ఇన్
ఓ.యస్.నెం : 39/2011
రామనాథం మల్లిఖార్జునరావు ... పిటీషనర్
మరియు
మారం వెంకయ్య (లేటు) మరియు యితరులు
... రెస్పాండెంట్స్
ఆర్3) మారం కిరణ్‌కుమార్, తండ్రి (లేటు) వెంకయ్య, 36 సంవత్సరముల వయస్సు, ఉద్యోగము, నివాసము, బేస్తపాలెం, చీరాల మునిసిపాలిటి
పై నెంబరు పిటీషన్‌లో మిమ్ములను మారం వెంకయ్య వారసులుగా దావాలో చేర్చమని ఎల్.ఆర్.పిటీషన్ వేయగా సదరు పిటీషన్‌లో మీరు నోటీసులు తీసుకోనకుండా కాలాపయన చేయుచున్న ందువలన మీకు ఇందువిషయమై ఆక్షేపణలున్న 2023 సంవత్సరము ఫిబ్రవరి నెల 10వ తారీఖున పగలు 10.30 గంటలకు ఖద్దునగాని, వకీలు ద్వారా గాని పై కోర్టులో హాజరై కోర్టు వారితో మనవి చేసుకోవలసనిది. లేని యెడల సదరు విషయమై నీ పరోక్షమున విచారించి తీర్మానము చేయుదురని తెలియజేయడమైనది.
// కోర్టు వారి అనుమతితో //
స్థలం : చీరాల గుంటుపల్లి శ్రీనివాసులు
తేది : 25-01-2023 న్యాయవాది,చీరాల

నోటీసు
అండర్ ఆర్డర్ 22రూల్ 4 ఆఫ్ సి.ఐ.సి.,
మహారాజశ్రీ చీరాల సీనియర్ సివిల్ జడ్జి వారి
కోర్టులో
ఐ.ఎ.నెం : 343/2020
ఇన్
ఓ.యస్.నెం : 22/2011
రామనాథం మల్లిఖార్జునరావు ... పిటీషనర్
మరియు
మారం వెంకయ్య (లేటు) మరియు యితరులు
... రెస్పాండెంట్స్
ఆర్3) మారం కిరణ్‌కుమార్, తండ్రి (లేటు) వెంకయ్య, 36 సంవత్సరముల వయస్సు, ఉద్యోగము, నివాసము, బేస్తపాలెం, చీరాల మునిసిపాలిటి
పై నెంబరు పిటీషన్‌లో మిమ్ములను మారం వెంకయ్య వారసులుగా దావాలో చేర్చమని ఎల్.ఆర్.పిటీషన్ వేయగా సదరు పిటీషన్‌లో మీరు నోటీసులు తీసుకోనకుండా కాలాపయన చేయుచున్న ందువలన మీకు ఇందువిషయమై ఆక్షేపణలున్న 2023 సంవత్సరము ఫిబ్రవరి నెల 10వ తారీఖున పగలు 10.30 గంటలకు ఖద్దునగాని, వకీలు ద్వారా గాని పై కోర్టులో హాజరై కోర్టు వారితో మనవి చేసుకోవలసనిది. లేని యెడల సదరు విషయమై నీ పరోక్షమున విచారించి తీర్మానము చేయుదురని తెలియజేయడమైనది.
// కోర్టు వారి అనుమతితో //
స్థలం : చీరాల గుంటుపల్లి శ్రీనివాసులు
తేది : 25-01-2023 న్యాయవాది,చీరాల

టిప్పర్‌ను ఢీకొన్న సబ్‌కలెక్టర్ కారు

- మార్కాపురం సబ్ కలెక్టర్ మాధవన్‌తో సహా ముగ్గురికి గాయాలు
- డ్రైవర్ పరిస్థితి విషమం

ప్రజాశక్తి-పొదిలి

రోడ్డు ప్రమాదంలో మార్కాపురం సబ్ కలెక్టర్ సేతు మాధవన్‌తో సహా ముగ్గురికి గాయాలైన ఘటన పొదిలి మండలంలోని ఉప్పలపాడు గ్రామం వద్ద ఒంగోలు-కర్నూలు ప్రధాన రాష్ట్ర రహదారిపై శనివారం జరిగింది. ఒంగోలులో జరిగే సమావేశానికి సబ్‌కలెక్టర్ తన వాహనంలో వెళుతుండగా ఉప్పలపాడు దాటిన తరువాత గ్రానైట్ పాలిషింగ్ యూనిట్ల వద్ద ఎదురుగా వస్తున్న టిప్పర్‌ను ఢీ కొట్టింది. దీంతో అందులో ఉన్న సబ్ కలెక్టర్, ఆయన సిబ్బంది, డ్రైవర్ గాయపడ్డారు. చీమకుర్తి వైపు నుండి వస్తున్న టిప్పర్ కుడి వైపు ఫ్యాక్టరీలోకి మలుపు తీసుకుంటుండగా ఎదురుగా వస్తున్న సబ్ కలెక్టర్ ప్రయాణిస్తున్న వాహనం వేగంగా ఢీకొట్టడంతో ఈ ప్రమాదం జరిగింది. ఈ ఘటనలో సబ్ కలెక్టర్ చేతికి స్వల్ప గాయమైంది. ఆయన అటెండర్, డ్రైవర్‌కు తీవ్ర గాయాలయ్యాయి. వీరిని హుటాహుటిన చీమకుర్తికి తరలించి ప్రాథమిక చికిత్స అనంతరం అటు నుండి ఒంగోలుకు తరలించారు. రిమ్స్‌లో చికిత్స అందిస్తున్నారు. గాయపడిన సబ్ కలెక్టర్‌ను, సిబ్బందిని కలెక్టర్ దినేష్‌కుమార్, జిల్లా అధికారులు పరామర్శించారు. ప్రమాదంలో కారు ముందు భాగం పూర్తిగా దెబ్బతింది. తీవ్రంగా గాయపడిన డ్రైవర్ పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం. ప్రమాద ఘటనపై పొదిలి పోలీసులు కేసు నమోదు చేశారు.

ప్రమాదంలో దెబ్బతిన్న సబ్ కలెక్టర్ కారు

టిప్పర్ ఇదే

అగ్నిప్రమాదంలో పొగాకు బ్యారెన్ దగ్ధం

ప్రజాశక్తి- జరుగుమల్లి

గొట్టాలపై కర్ర పడటంతో మంటలు చెలరేగడంతో ఓ పొగాకు బ్యారెన్ దగ్ధమైంది. ఈ ఘటన మండల పరిధిలోని అక్కచెఱువు పాలెం గ్రామంలో శనివారం చోటు చేసుకుంది. గ్రామానికి కొమ్మాలపాటి శ్రీనివాసరావు బ్యారన్‌లో పొగాకు కాల్పు జరుపుతున్నారు. ఈ నేపథ్యంలో గొట్టాలపై కర్ర పడటంతో మంటలు వ్యాపించాయి. దీంతో బ్యారెన్‌లోని పొగాకు మొత్తం కాలిబూడిదైంది. పొగాకు క్యూరింగ్ (కాల్పు) శనివారం సాయంత్రానికి పూర్తి కావాల్సి వుంది. ఈ నేపథ్యంలో అగ్ని ప్రమాదం సంభవించడంతో బ్యారన్ లోని 7.5 క్వింటాళ్ళ పొగాకు, 1250 కర్రలు, 42 టైర్లు రేకులు,పూర్తిగా కాలి పోయింది. మంట వేడికి బ్యారన్ గోడలకు నెర్రలు వచ్చాయి. ఈ ప్రమాదంలో సుమారు రూ.6.50 లక్షలు నష్టం వాటిల్లినట్లు బాధితుడు శ్రీనివాసరావు తెలిపారు. ఈ బ్యారెన్ పక్కనే ఉన్న మరో బ్యారెన్‌కు మంటలు అంటుకోవడంతో అగ్నిమాపక సిబ్బంది అదుపు చేశారు.

అగ్ని ప్రమాదంలో దగ్ధమైన పొగాకు బ్యారెన్

బాధితుడిని పరామర్శిస్తున్న ఎమ్మెల్యే స్వామి

ఘటనా స్థలాన్ని సందర్శించిన ఎమ్మెల్యే స్వామి

అగ్ని ప్రమాదంలో దగ్ధమైన పొగాకు బ్యారన్‌ను కొండపి ఎమ్మెల్యే డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి శనివారం సాయంత్రం సందర్శించారు. బాధితుడు శ్రీనివసరావు పరామర్శించారు. బాధితుడి నష్టపరిహారం అందేలా చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి కొండపి నియోజక వర్గ కార్య నిర్వాహక కార్యదర్శి బత్తిన పూర్ణ చంద్రరావు, కొమ్మాలపాటి కృష్ణ, పొగాకు బోర్డు ఇన్సూరెన్స్ సర్వేయరు శింగయ్య, గ్రామస్తులు పాల్గొన్నారు.

హెల్మెట్ వినియోగం తప్పనిసరి : ఎస్‌పి

ప్రజాశక్తి -బాపట్ల జిల్లా

ద్విచక్ర వాహనాలపై ప్రయాణించేవారు రోడ్డు ప్రమాదాల నుండి రక్షణ కోసం తప్పని సరిగా హెల్మెట్ ధరించాలని బాపట్ల ఎస్‌పి వకుల్ జిందాల్ తెలిపారు. ఎస్‌పి ఆదేశాల మేరకు 'నో యాక్సిడెంట్ డే' లో భాగంగా జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలోని పోలీసు అధికారులు, సిబ్బంది ద్విచక్ర వాహనాలపై ప్రయాణించే వారికి, పాఠశాలలు, కళాశాల విద్యార్థులకు సేఫ్టీ ఫస్ట్ హెల్మెట్ మస్ట్ అనే నినాదంతో హెల్మెట్ ఆవశ్యకత గురించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్‌పి మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలలో ఎక్కువ శాతం ద్విచక్ర వాహనాలపై ప్రయాణించేవారే మత్యువాత పడుతున్నారన్నారు. అందుకు ప్రధాన కారణం హెల్మెట్ ధరించకపోవడమేనన్నారు. రోడ్డు ప్రమాదాలు ఒక్కరినే బలిగొనవని మొత్తం కుటుంబాన్నే విచ్ఛిన్నం చేస్తా యన్నారు. ఇలాంటి విపత్కర పరిస్థితులను నిత్యం కళ్ళముందు చూస్తూనే ఉంటామని తెలిపారు. నష్టం జరిగిన తర్వాత ఆలోచించే కంటే ముందే జాగ్రత్త పడితే మంచిదన్నారు.జరిమానాలు, కేసులకు భయపడి చాలా మంది హెల్మెట్‌ను కొంటున్నా, వాటిని వినియోగించడంలో శ్రద్ధ చూపడం లేదన్నారు. వెంట తెచ్చుకుని పోలీసులు కనిపిస్తే ధరించడం, లేదంటే బండి హ్యాండిల్‌కు తగిలిస్తున్నట్లు తెలిపారు. హెల్మెట్ ధరించడం వల్ల అనేక ప్రయోజనాలున్నాయన్నారు. ప్రమాదంలో తలకు గాయాలు తగలకుండా కాపాడు తుందని, దాని వలన ప్రాణాపాయం నుండి బయటపడవచ్చునన్నారు. దుమ్ము, ధూళి, ఎండ నుండి రక్షణ పొందవచ్చునని తెలిపారు.

పౌష్టికాహారం అందజేస్తున్న ఎమ్మెల్యే కరణం బలరామ కృష్ణమూర్తి

రామానంద సరస్వతి ట్రస్ట్

సేవలు అభినందనీయం ఎమ్మెల్యే

చీరాల : వాడరేవు రామానంద సరస్వతి ట్రస్టు ద్వారా అందిస్తున్న సేవలు అభినందనీయమని కరణం బలరామకృష్ణమూర్తి తెలిపారు. ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏరియా ఆసుపత్రిలో 70 మంది టీబీ వ్యాధిగ్రస్తులకు రూ.4 లక్షల విలువైన పౌష్టికాహారాన్ని శనివారం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆపదలో ఉన్నవారు, పేదవారిని ఆదుకొనేందుకు పతి ఒక్కరూ ముందుకురావాలన్నారు. సేవలో సంతృప్తి,సంతోషం ఉంటుందన్నారు. భవిష్యత్తులోనూ ట్రస్టు ఆధ్వర్యంలో మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహించిన మంచి పేరుప్రతిష్టలు తెచ్చుకోవాలని ఆకాంక్షిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ జంజనం శ్రీనివాసరావు, ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శేష కుమార్, డాక్టర్ పేట శ్రీకాంత్, ట్రస్ట్ ఉపాధ్యక్షుడు కె. కష్ణారావు, మేనేజర్ నారాయణం సురేష్ పాల్గొన్నారు.

బుల్లెట్ అదుపుతప్పి యువకుడు మృతి

ఒంగోలు క్రైం : బుల్లెట్ అదుపు తప్పి స్తంభాన్ని ఢీకొన్న ఘటనలో ఓ యువకుడు మృతిచెందాడు. ఈ ఘటన నగర పరిధిలోని గద్దలగుంట సమీపంలో శనివారం చోటు చేసుకుంది.ఈ ప్రమాదంలో కేశవరాజుకుంటకు చెందిన ఉమ్మిడి శెట్టి వెంకటేష్ (17) మృతిచెందాడు. మృతుడు పదవతరగతి వరకూ చదుకుని ఇంటి వద్దనే ఉంటున్నాడు. ఈ నేపథ్యంలో గద్దలగుంటలోని తన మిత్రులను కలిసిచేందుకు బుల్లెట్‌పై వెళ్లాడు. వారితో మాట్లాడిన తర్వాత ఇంటికి బయలు దేరాడు. ఈ క్రమంలో బుల్లెట్ అదుపుతప్పి స్తంభాన్ని ఢీకొంది. దీంతో అక్కడికక్కడే మృతిచెందాడు. మృతుడి తండ్రి ఫిర్యాదు మేరకు తాలూకా పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

జూదరులు అరెస్టు

దర్శి : మండలంలోని కొత్తపల్లి గ్రామ శివారు పొల్లాల్లో నిర్వహిస్తున్న పేకాట శిబిరంపై దాడులు నిర్వహించిన ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నట్లు ఎస్ఐ రామకృష్ణ తెలిపారు. నిందితుల వద్ద రూ.1,500 నగదును స్వాధీనం చేసుకున్నట్లు ఆయన తెలిపారు. నిందితులపై కేసు నమోదు చేసి కోర్టులో హాజరు పరచనున్నట్లు ఎస్ఐ తెలిపారు.

అదుపు తప్పి కారు బోల్తా

భట్టిప్రోలు : టైరు పగలడంతో ఓ కారు అదుపు బోల్తా కొట్టింది. ఈ ఘటన మండల పరిధిలోని వెల్లటూరు గ్రామంలో కొల్లూరు రహదారిలో శనివారం చోటు చేసుకుంది. రేపల్లె నుంచి విజయవాడకు వెళ్తున్న ఇన్నోవా కారుకు ఘటనా స్థలం వద్దకు వచ్చేసరికి టైరు పగిలింది. దీంతో అదుపు తప్పి పంట కాలువ లోకి దూసుకు వెళ్ళింది. అదే సమయంలో అటుగా వస్తున్న టివిఎస్ వాహనాన్ని కూడా దూసుకు పోయింది. అయితే ఈ ప్రమాదంలో ఇద్దరు స్వల్ప గాయాలతో బయట పడ్డారు.

2796 టన్నుల ఇసుక సీజ్

కొత్తపట్నం : అక్రమంగా ఇసుక తవ్వుతున్న పొలాన్ని సీజ్ చేసినట్టు ఒంగోలు సెబ్ సిఐ లత తెలిపారు. ఎస్‌పి మల్లిక గర్గ్ ఆదేశాలు మేరకు మండల పరిధిలోని గమళ్లపాలెం గ్రామంలో అక్రమంగా ఇసుకను తవ్వి ఉన్న బలగాని బ్రహ్మయ్య అలియాస్ పుచ్చకాయల బ్రహ్మయ్యకు సంబంధించిన పొలాన్ని సీజ్ చేసినట్టు ఆమె తెలిపారు. సర్వే నెంబరు 2036, డికె. పట్టా పొలంలో 2796 టన్నుల ఇసుకను సీజ్ చేసి కేసునమోదు చేసినట్టు ఆమె తెలిపారు. ఈ దాడుల్లో సెబ్ ఎస్ఐ ఎస్ఐ గోపాలకృష్ణ, హెడ్ కానిస్టేబుల్ కోటేశ్వరరావు, రాజుపాలెం విఆర్ఒ చంద్రశేఖర్, సర్వేయర్ వంశీకృష్ణ ,గనులు మరియు భూగర్భశాఖ రాయలిటీ ఇన్‌స్పెక్టర్ మురళీకృష్ణ, సర్వేయర్ చాల్లాల్ ,కొత్తపట్నం పోలీసులు పాల్గొన్నారు.

టిడిపి నాయకుల ప్రత్యేక పూజలు

పర్చూరు : టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ప్రారంభించిన యువగళం పాదయాత్ర విజయవంతం కావాలని కోరుతూ స్థానిక షిర్డి సాయి మందిరంలో రాష్ట్ర బిసి సెల్ నాయకులు కోడూరి శేషబ్రహ్మాచారి ఆధ్వర్యంలో టిడిపి నాయకులు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం 108 టెంకాయలు కొట్టారు.ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు షేక్ షంషుద్దీన్, నాయకులు మానం హరిబాబు, హుస్సేన్, సాంబయ్య, హరిప్రసాద్,మక్కెన శేఖర్‌బాబు పాల్గొన్నారు.

బహుమతులు అందజేత

చీరాల : సేవా భారతి సంస్థ ఆధ్వర్యంలో స్థానిక ఆంధ్రరత్న మున్సిపల్ హైస్కూల్లో శనివారం సూర్య నమస్కారాల పోటీలు నిర్వహించారు ఈ సందర్భంగా సమస్త ప్రతినిధులు మాట్లాడుతూ విద్యార్థులోని ప్రతిభ, సజనాత్మకతను వెలికి తీసేందుకు ఈ పోటీలు నిర్వహించినట్లు తెలిపారు. అనంతరం విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో హైస్కూల్ ఇన్‌ఛార్జి పధాన ఉపాధ్యాయుడు కౌతారపు రాజేంద్రప్రసాద్, వ్యాయామ ఉపాధ్యాయులు నాగాళ్ళ రమణారావు, పావని భాను చంద్రమూర్తి, కె.శ్రీనివాస రావు మాధవి, సంస్థ ప్రతినిధులు రాజశేఖర్,మహేష్ చుండూరి అశోక్, దీపు తదితరులు పాల్గొన్నారు.

జాతీయస్థాయి ఖోఖో పోటీలకు పంగులూరు విద్యార్థులు

ప్రజాశక్తి - పంగులూరు

ఈ నెల30 నుంచి ఫిబ్రవరి 3 వరకూ మధ్యప్రదేశ్ రాష్ట్రంలోని జబల్పూర్‌లో నిర్వహించనున్నట్లు జాతీయస్థాయి ఖేలో ఇండియా ఖోఖో పోటీలకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర (అండర్-19) ఖోఖో జట్టుకు ఉమ్మడి ప్రకాశం జిల్లాలోని పంగులూరుకు చెందిన ఎనిమిది మంది క్రీడాకారులు ఎంపికైనట్లు రాష్ట్ర ఖోఖో కార్యదర్శి మేకల సీతారామరెడ్డి శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. ఇందులో నలుగురు పంగులూరులోని మాగుంట సుబ్బరామిరెడ్డి మరియు బాచిన నారాయణమ్మ జూనియర్ కళాశాలకు చెందిన క్రీడాకారులు కాగా, మరో నలుగురు పంగులూరులోని ఎస్ఆర్ఆర్ ఖోఖో అకాడమీకి చెందిన క్రీడాకారులని ఆయన చెప్పారు. ఖోఖో జట్టులో మొత్తం 15 మంది క్రీడాకారులకు గానూ అందులో 8 మంది పంగులూరు గ్రామానికి చెందిన క్రీడాకారులు ఉండటం ఆనందంగా ఉందని రాష్ట్ర ఖోఖో అసోసియేషన్ చైర్మన్, మాజీ ఎమ్మెల్యే బాచిన చెంచు గరటయ్య ఆనందం వ్యక్తం చేశారు. జాతీయస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులను ఖోఖో అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు టిఎస్ఆర్ కె.ప్రసాదు, వైసిపి అద్దంకి నియోజకవర్గ ఇన్‌ఛార్జి, శాప్ నెట్ చైర్మన్ బాచిన కృష్ణ చైతన్య, పంగులూరు గ్రామ సర్పంచి గుడిపూడి నాగేంద్రమ్మ, జడ్‌పిటిసి రాయిని ప్రమీల వెంకట సుబ్బారావు, ప్రిన్సిపల్ ఎస్.రమేష్ బాబు, మాగుంట కళాశాల చైర్మన్, ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసరెడ్డి అభినందించారు. క్రీడాకారులు ఈ స్థాయికి చేరటానికి విశేషమైన కృషి చేసిన కళాశాల ఫిజికల్ డైరెక్టర్, రాష్ట్ర ఖోఖో కార్యదర్శి మేకల సీతా రామిరెడ్డికి క్రీడాకారులు కృతజ్ఞతలు తెలిపారు. జాతీయస్థాయి ఖోఖో పోటీలకుఎంపికైన క్రీడాకారులను, జిల్లా ఖోఖో అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు కె.భాస్కరరావు బి. కాశీ విశ్వనాథరెడ్డి, ట్రెజరర్ హనుమంతరావు, శాప్ ఎమ్‌డి ఎం. ప్రభాకర్ రెడ్డి, గ్రామ పెద్దలు అభినందించారు.

మాగుంట కళాశాల నుంచి ఎంపికైన క్రీడాకారులు వీరే..

ఎన్.షాలెం రాజు, ఆర్. మంత్ర నాయక్, జి. నాని, ఎ. కోరేశ్ బాబు ఎన్నికయ్యారు.

ఎస్ఆర్ఆర్ ఖోఖో అకాడమీ నుండి ఎంపికైన క్రీడాకారులు వీరే...

ఎం. ఫణి కుమార్, కె.వంశీ,ఆర్.సూరినాయుడు, కె. మహేష్. ఎంపికయ్యారు. వీరందరికీ చిత్తూరులోని డిఎస్‌సి స్టేడియంలో గత 14 రోజులుగా కోచింగ్ శిబిరం నిర్వహించారు.

ఎంఈఓను సన్మానిస్తున్న నాయకులు

అవార్డు గ్రహీతకు సన్మానం

ప్రజాశక్తి అద్దంకి

చీరాల డివిజన్ స్థాయిలో ఉత్తమ ఎంఈఓగా అవార్డు అందుకున్న అద్దంకి ఎంఈఓ రావూరి అమర్‌నాథ్‌ను ఎస్‌సి,ఎస్‌టి, బిసి, మైనారిటీస్ ఐక్య వేదిక ఆధ్వర్యంలో శనివారం సన్మానించారు. ఈ సందర్భంగా ఎస్‌సి,ఎస్‌టి, బిసి, మైనారిటీస్ ఐక్య వేదిక రాష్ట్ర అధ్యక్షుడు జ్యోతి రమేష్ బాబు మాట్లాడుతూ ఎంఈఓ అమర్‌నాథ్ వత్తిడే దైవంగా భావిస్తూ అందరికీ ఎల్లవేళలా అందుబాటులో ఉండే అధికారిగా గుర్తింపు పొందారన్నారు. ఆయన సేవలకు గుర్తింపుగా చీరాల డివిజన్ స్థాయిలో ఉత్తమ ఎంఈఓగా అవార్డు అందుకోవడం అద్దంకివాసులకు గర్వకారణమని తెలిపారు. భవిష్యత్‌లోనూ ప్రజలకు మెరుగైన సేవలు అందించి మరిన్ని అవార్డులు అందుకోవాలని ఆయన ఆకాంక్షించారు. ఎంఈఓను ఆదర్శంగా తీసుకొని అధికారులందరూ పనిచేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సంఘ బాధ్యులు చెన్నుపల్లి నాగేశ్వరరావు, జ్యోతి శ్రీమన్నారాయణ మూర్తి, మందా జోసెఫ్, సయ్యద్ ఖాసిం, సయ్యద్ ఖాసిం వలి, కొమ్మలపాటి బుజ్జి బాబు, బండారు చంటి , సీనియర్ సహాయకులు పివి.రమణ, శ్రీనివాస్ తహశీల్దారు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

అమ్మ మల్టీ స్పెషాలిటీ ఐ హాస్పిటల్‌లో..

అత్యాధునిక వైద్యసేవలు : అమృతపాణి

- ఘనంగా హాస్పిటల్ ప్రారంభోత్సవం

- పాల్గొన్న మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీ, ఎమ్మెల్సీ

ప్రజాశక్తి -చీరాల

కంటి వైద్య రంగంలో అత్యాధునిక వైద్య పరికరాలను చీరాల ప్రాంత ప్రజలకు అందుబాటులోకి తీసుకొచ్చి అన్ని కంటి సమస్యలకు ఒకే చోట చికిత్స అందచేస్తున్న అమ్మ మల్టీ స్పెషాలిటీ ఐ హాస్పిటల్ సేవలను సద్వినియోగం చేసుకోవాలని డాక్టర్ అమృతపాణి తెలిపారు. అమ్మ మల్టీ స్పెషాలిటీ ఐ హాస్పిటల్‌ను శనివారం ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రులు మేరుగ నాగార్జున, ఆదిమూలపు సురేష్ , రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకటరమణ, చీరాల ఎమ్మెల్యే కరణం బలరామ కృష్ణమూర్తి, మాజీ ఉప సభాపతి కోన రఘుపతి, వైసిపి చీరాల నియోజక వర్గ ఇన్‌ఛార్జి కరణం వెంకటేష్, మాజీ ఎమ్మెల్యే బుచేపల్లి శివప్రసాద్ రెడ్డి, ఎమ్మెల్సీ పోతుల సునీత, వైసిపి కొండిపి నియోజక వర్గ ఇన్‌ఛార్జి వరికూటి అశోక్ బాబు, డాక్టర్ పావులూరి సుబ్బారావు పాల్గొని వివిధ రకాల విభాగాలను ప్రారంభించారు.ఈ సందర్భంగా డాక్టర్ అమృతపాణి మాట్లాడుతూ చీరాలలో కంటికి సంబంధించి అన్ని రకాల వైద్య సదుపాయాలని ఒకే చోటకు తీసుకు రావాలనే లక్ష్యంతో పెద్దల సహాయ సహకారాలతో తన తనయుడు హాస్పటల్ ఎమ్‌డి వరికూటి భరత్ సారథ్యంలో అమ్మ మల్టీ స్పెషాలిటీ ఐ హాస్పిటల్‌ను అందుబాటులోకి తీసుకొచ్చినట్లు తెలిపారు.కంటి వ్యాధులకు సంబంధించిన సమస్యలపై ఇక మీదట మధురై ,హైదరాబాద్, గుంటూరు, విజయవాడ లాంటి నగరాలకు వెళ్ళానవసరం లేకుండా అన్ని రకాల కంటికి సంబంధించిన వ్యాధి నిర్ధారణ మరియు చికిత్స చీరాలలోనే అందించనున్నట్లు తెలిపారు. త్వరలో డాక్టర్ వైఎస్ఆర్ ఆరోగ్యశ్రీ ద్వారా కంటి ఆపరేషన్లు నిర్వహించనున్నట్లు తెలిపారు. పేదలకు తక్కువ ఖర్చులో కంటి వైద్య సేవలు అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో చీరాల మున్సిపాలిటీ చైర్మన్ జంజనం శ్రీనివాస్ రావు,గోసాల ఆశీర్వాదం , దేవరపల్లి కుమార్, చుండూరు వాసు, బుర్ల వెంకట్రావు , శ్రీ కామాక్షి కేర్ హాస్పిటల్ వైద్యుడు డాక్టర్ తాడివలస దేవరాజు, దామర్ల శ్రీ కృష్ణ ,కబీర్, శిఖా సురేష్ కోడూరి ప్రసాద్ రెడ్డి, శివ, పేర్లి నాని , అర్జిలి ప్రసాద్, ప్రభాకర్, గోశాల అశోక్, దేవరపల్లి నరేష్, శ్రావణం శ్యామ్యుల్, కమలాకర్, గొట్టిపాటి చిట్టిబాబు, చిరంజీవి, సురేష్ నాయుడు,గోలి సాయి, గుద్దంటి సుధాకర్, వివిధ ప్రజాసంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

హాస్పిటల్‌ను ప్రారంభిస్తున్న ఎంపీ మోపిదేవి

హాస్పిటల్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీ, ఎమ్మెల్సీ, వైసిపి ఇన్‌ఛార్జులు

పేదల సంక్షేమమే ధ్యేయం : మోపిదేవి

ప్రజాశక్తి-రేపల్లె

పేదల సంక్షేమమే ధ్యేయంగా ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పాలన సాగిస్తున్నట్లు రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకటరమణారావు తెలిపారు. రేపల్లె పట్టణంలోని నూతనంగా నిర్మించిన సచివాలయ భవనాన్ని శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మోపిదేవి మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సచివాలయ వ్యవస్థను అందుబాటులోకి తెచ్చినట్లు తెలిపారు. గత మూడు సంవత్సరాలుగా గ్రామాలు, పట్టణాల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ఎంతో కృషి చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే దేవినేని మల్లికార్జునరావు, మున్సిపల్ చైర్మన్ కట్టా మంగా, వైస్ చైర్మన్ ప్రశాంత్ కుమార్, విశ్వనాథ గుప్తా, వైసిపి పట్టణ కన్వీనర్ గడ్డం రాధాకృష్ణమూర్తి, ది కోపరేటివ్ బ్యాంక్ డైరెక్టర్ చదలవాడ శ్రీనివాసరావు, 8వవార్డు ఇన్‌ఛార్జి సింహాచలం, 10 వార్డ్ కౌన్సిలర్ వీరేళ్ళ లక్ష్మీప్రసన్న, సర్పంచుల సంఘం మండల అధ్యక్షుడు అంజయ్య, వైసిపి రూరల్ కన్వీనర్ గాదె వెంకయ్య బాబు, వైసిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

సచివాలయాన్ని ప్రారంభిస్తున్న ఎంపీ మోపిదేవి

శిక్షణా తరగతులు జయప్రదం చేయాలి

ఎపి ప్రజానాట్యమండలి రాష్ట్ర కార్యదర్శి అనిల్ కుమార్

ప్రజాశక్తి - నగరం

రేపల్లెలో ఫిబ్రవరి 4,5,6 తేదీల్లో నిర్వహిస్తున్నట్లు ఎపి ప్రజానాట్యమండలి రాష్ట్ర శిక్షణా తరగతులను జయప్రదం చేయాలని ప్రజా నాట్యమండలి రాష్ట్ర కార్యదర్శి ఎస్.అనిల్ కుమార్ తెలిపారు. శిక్షణా రతగతులకు సబంధించిన పోస్టర్‌ను శనివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అనిల్ కుమార్ మాట్లాడుతూ వామపక్ష భావజాలం కలిగి అనేక పోరాటాలకు స్ఫూర్తినిచ్చే నాయకులు ఎదిగిన రేపల్లెలో ప్రజా నాట్యమండలి రాష్ట్ర శిక్షణా తరగతులు మూడు రోజులపాటు మైనేని సీతారామయ్య కళ్యాణ మండపంలో నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ శిక్షణా తరగతులకు రాష్ట్ర నలుమూలల నుంచి 200 మంది కళాకారులు హాజరు కానున్నట్లు తెలిపారు. రేపల్లెలో తొలిసారిగా నిర్వహిస్తున్న ప్రజానాట్యమండలి రాష్ట్ర శిక్షణా తరగతులు జయప్రదం అయ్యేందుకు ప్రజలందరూ తోడ్పాటునివ్వాలని కోరారు. సమాజ మార్పుకోసం నిర్వహిస్తున్న పోరాటాల్లో కళల పాత్ర కీలకమైనదని తెలిపారు. చరిత్రలో జరిగిన పోరాటాల్లో అనేక అనుభవాలు ఉన్నాయని తెలిపారు. కళ ప్రజల కోసం,కళ ప్రగతి కోసం లక్ష్యంతో ప్రజానాట్యమండలి ఏర్పడినటుల ఆయన తెలిపారు. ఉద్యమాల ద్వారా ప్రజల్లో చైతన్యం తీసుకురావడానికి ప్రజానాట్యమండలి కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఆంధ్రరాష్ట్రంలో జరిగిన అనేక ప్రజాపోరాటాల్లో ప్రజానాట్యమండలి ముందున్నట్లు తెలిపారు. అక్షరాస్యతా, సారా వ్యతిరేక ఉద్యమం, కూలి రేట్ల ఉద్యమం, గిట్టుబాటు ధర ఉద్యమం, సబ్ ప్లాన్ ఉద్యమం లాంటి అనేక ఉద్యమాలకు ప్రజానాట్య మండలి ఉత్తేజం,ప్రేరణ ఇచ్చినట్లు తెలిపారు. బ్రహ్మం, వేమన,అన్నమయ్య పుచ్చలపల్లి సుందరయ్య లాంటి సాహితీ సాంస్కృతిక, తేజోమూర్తుల జీవితాలను దేశం నలుమూలల నత్యదృశ్య నాటక కళారూపాల ద్వారా ప్రజా నాట్యమండలి ప్రజలు చెంతకు చేర్చినట్లు తెలిపారు. నేటి సమాజంలో విదేశీ సంస్కృతి విలయతాండవ చేస్తున్న నేపథ్యంలో మతోన్మాదం పడగవిప్పి పరిపాలిస్తున్నట్లు తెలిపారు. ఈ కాలంలో మానవత్వభావాలు వెల్లివిరియాలన్నారు. మనిషిలోని మంచి తనానికి విలువనివ్వాలని, శ్రమను గౌరవించాలని, తెలుగునాట సాంస్కృతిక పునర్వికాసం కోసం పోరాటాన్ని కొనసాగించాలని ప్రజానాట్యమండలి బావిస్తున్నట్లు తెలిపారు. అందుకోసం రేపల్లెలో జరిగే శిక్షణ తరగతులు జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ ప్రచారంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు సి.హెచ్.మణిలాల్, ప్రజానాట్యమండలి నాయకుడు బి.సుబ్బారావు, సిపిఎం నాయకులు ఎవిపికె. సుబ్రహ్మణ్యం, కె.రమేష్ బాబు, జి. మరియదాసు, కె.రాంబాబు పాల్గొన్నారు.

పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న నాయకులు

ప్రజాశక్తి 5
ఆదివారం 29 జనవరి 2023

ప్రజలతో మాట్లాడుతున్న బాలినేని

31వ డివిజన్‌లో 'గడపగడపకూ మన ప్రభుత్వం'

ప్రజాశక్తి-ఒంగోలు సబర్బన్

రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం శనివారం నగరంలోని 31వ డివిజన్ సిఆర్‌పి క్వార్టర్స్ ప్రాంతంలో జరిగింది. కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు. ఇంటింటికి తిరిగి ప్రజా సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో నగర మేయర్ గంగాడ సుజాత, డిప్యూటి మేయర్ వెలనాటి మాధవరావు, స్థానిక కార్పొరేటర్ తన్నీరు నాగజ్యోతి, నగరపాలక సంస్థ కమిషనర్ ఎం వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

వైద్యపరీక్షలు చేస్తున్న డాక్టర్

కంటి వైద్యశిబిరానికి విశేష స్పందన

ప్రజాశక్తి-పెద్దదోర్నాల

దోర్నాలలోని పంచాయతీ కార్యాలయంలో శనివారం సన్నిధి రాజారావు హేమలత ట్రస్టు ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. కర్నూలుకు చెందిన అమిలియో కంటి ఆసుపత్రి వైద్యులు వైద్య సేవలు అందించారు. ఈ శిబిరాన్ని దోర్నాల పంచాయితీ సర్పంచ్ చిత్తూరి హారిక ప్రారంభించి మాట్లాడారు. పేద ప్రజలకు వైద్య చికిత్సలు అందించడం గొప్ప విషయమన్నారు. సన్నిధి రాజారావు, హేమలత ట్రస్ట్ ద్వారా పేద ప్రజలకు సేవలు అందించడం అభినందనీయమని చెప్పారు. భవిష్యత్తులో మరిన్ని సేవా కార్య క్రమాలు నిర్వహించాలని కోరారు. 200 మంది రోగులకు పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో వైసీపీ మండల కన్వీనర్ గంట వెంకట రమణారెడ్డి, గురవారెడ్డి కాశిరెడ్డి, ట్రస్టు కమిటీ చైర్మన్ కిశోర్ కిరణ్ కుమార్, కరుణాకర్ పాల్గొన్నారు.

అంతర్‌జిల్లా హ్యాండ్‌బాల్ పోటీలు ప్రారంభం

ప్రజాశక్తి-దొనకొండ

ఈ నెల 28, 29, 30వ తేదిల్లో జరిగే 66వ ఎస్‌జీఎఫ్ ఏపీ అంతర్ జిల్లా హ్యాండ్‌బాల్ ఛాంపియన్‌షిప్ పోటీలు దొనకొండలో శనివారం అట్టహాసంగా మొదలయ్యాయి. జిల్లా పరిషత్ ఛైర్మన్ బూచేపల్లి వెంకాయమ్మ డిఈఓ విజయభాస్కర్, డివైఈఓ అనితారోజ్, ఎంపీపీ బొరిగొర్ల ఉషామురళీ, సర్పంచ్ కొంగలేటి గ్రేస్‌రత్నకుమారి దేవానంద్, మండల కన్వీనర్ కాకర్ల క్రిష్ణారెడ్డితో కలిసి పోటీలు ప్రారంభించారు. రాష్ట్రంలో 13 జిల్లాల నుండి 17 ఏళ్ళలోపు బాలబాలికలు రెండేసి జట్లు చొప్పున ఈ పోటీల్లో పాల్గొంటున్నారు. ముందుగా జడ్‌పి ఛైర్‌పర్సన్ క్రీడాజ్యోతిని వెలిగించి, రిబ్బన్ కట్ చేసి పోటీలు ప్రారంభించారు. అనంతరం కోర్టులో ఆమె హ్యాండ్ బాల్ విసిరి క్రీడాకారుల్లో ఉత్సాహాన్ని నింపారు. క్రీడాకారులు బాగా ఆడి తమ జిల్లాకు మంచి పేరు తేవాలని ఛైర్‌పర్సన్ సూచించారు.

క్రీడా జ్యోతిని వెలిగిస్తున్న బూచేపల్లి వెంకాయమ్మ

దర్శి మండలంలోని రాజంపల్లి జడ్‌పీ ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రదర్శించిన కోలాటం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. పలు పాఠశాలల విద్యార్థులు నృత్యాలు చేసి అలరించారు. మూడు రోజులు పాటు ఈ పోటీలు జరుగుతాయని, ప్రతిభ కనబరచిన జట్లను నేషనల్ స్థాయిలో ఆడేందుకు ఎంపిక అవుతారని రామాంజనేయులు వివరించారు. కార్యక్రమంలో డీఈఓ విజయభాస్కర్, డిప్యూటి డీఈఓ అనితారోజ్, ఎంపీపీ బొరిగొర్ల ఉషామురళీ, సర్పంచ్ కొంగలేటి గ్రేస్‌రత్నకుమారి దేవానంద్, జడ్‌పీటీసీ యం.సుధాకర్, మండల కన్వీనర్ కాకర్ల క్రిష్ణారెడ్డి, ఎస్‌ఐ యం.సైదుబాబు, అన్ని జిల్లాల పీడీలు, పీఈటీలు పాల్గొన్నారు.

కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

ఎపి మున్సిపల్ వర్కర్స్ అండ్ ఫెడరేషన్ నేతల వినతి

ప్రజాశక్తి-ఒంగోలు సబర్బన్

ఒంగోలు నగరపాలక సంస్థ లోని పారిశుధ్య, ఇంజినీరింగ్ విభాగాలలో పనిచేసే కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ఎపి మున్సిపల్ వర్కర్స్, ఎంప్లాయిస్ ఫెడరేషన్ (సిఐటియు) నాయకులు శనివారం కమిషనర్ ఎం వెంకటేశ్వరరావుకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భం గా యూనియన్ నగర వర్కింగ్ సెక్రటరి శ్రీరామ శ్రీనివాసరావు మాట్లాడుతూ కొత్తగా రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయాలని తలపెట్టిన జీఓ నెంబర్ 3 వల్ల కార్మికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. కార్మికులకు ముఖ ఆధారిత హాజరు అమలు ఆచరణలో అనేక ఇబ్బందులకు గురిచేస్తుందన్నారు. కార్మికుల్లో ఎక్కువమంది నిరక్షరాస్యులు, తక్కువ చదువు కలిగిన వారు ఉన్నారని వివరించారు. వారికి ఆండ్రాయిడ్ ఫోన్‌ల వినియోగం తెలియదని చెప్పారు. మెజారిటి కార్మికుల వద్ద స్మార్ట్ ఫోన్‌లు లేవని వివరించారు. సెల్‌ఫోన్ వాడకం తెలియని కార్మికులకు ఫేస్ రీడింగ్ నిబంధన పెద్ద

కమిషనర్‌కు వినతిపత్రం ఇస్తున్న నాయకులు

సమస్యగా మారిందన్నారు. నగరం నలుమూలల ఎక్కడెక్కడో అత్యవసర విధుల్లో ఉన్న కార్మికులు రోజుకు రెండుసార్లు మున్సిపల్ ఆఫీసుకు వచ్చి సెల్‌ఫోన్‌లో హాజరు నమోదు చేసుకోవడం కూడా తీవ్రమైన ఇబ్బందిగా తయారైందన్నారు. తక్షణమే ముఖ ఆధారిత హాజరు విధానాన్ని రద్దు చేయాలని కోరారు. నగరపాలక సంస్థలోని వివిధ విభాగాల్లో చనిపోయిన కార్మికుల స్థానంలో వారి కుటుంబ సభ్యులను విధుల్లోకి తీసుకోవాలని దాదాపు సంవత్సర కాలంగా కార్యాలయం చుట్టూ తిరుగుతున్నా పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే చనిపోయిన కార్మికుల స్థానంలో వారి కుటుంబ సభ్యులను విధుల్లోకి తీసుకోవాలని కోరారు. కార్మికులకు ఈఎస్‌ఐ కార్డులు మంజూరు చేయాలని కోరారు. దీర్ఘకాలికంగా ఉన్న ఈపిఎఫ్ సమస్య పరిష్కరించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సమ్మె కాలంలో కార్మికులకు ఇచ్చిన హామీలను నెరవేర్చేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. క్లాప్ ఆటో డ్రైవర్లుకు పెండింగ్ వేతనాలు వెంటనే ఇప్పించాలని, వారికి ఈఎస్‌ఐ, ఈపిఎఫ్, సౌకర్యం కల్పించాలని , కోవిడ్ సమయంలో విధుల్లోకి తీసుకున్న కార్మికులను ఆప్కాస్‌లో చేర్చాలని, వారికి పెండింగ్‌లో ఉన్న మూడు నెలల వేతనాన్ని వెంటనే చెల్లించాలని కోరారు. వినతిపత్రం సమర్పించిన వారిలో యూనియన్ జిల్లా కార్యదర్శి కొర్నెపాటి శ్రీనివాసరావు, సిఐటియు నగర కార్యదర్శి టి మహేష్, నగర నాయకులు తంబి శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న డాక్టర్ బ్రహ్మారెడ్డి

మహిళల్లో ప్రశ్నించేతత్వం పెరగాలి

జెవివి జాతీయ అధ్యక్షుడు డాక్టర్ బ్రహ్మారెడ్డి

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

మహిళల్లో ప్రశ్నించేతత్వంతో పాటు నాయకత్వ లక్షణాలు చారిత్రాత్మక అవసరమని జనవిజ్ఞానవేదిక జాతీయ అధ్యక్షులు డాక్టర్ బ్రహ్మారెడ్డి తెలిపారు. జెవివి సమతా వేదిక మహిళా విభాగం ఆధ్వర్యంలో స్థానిక గద్దలగుంట ఆరామ క్షేత్రంలో రెండు రోజులపాటు జరిగిన శిక్షణ శిబిరంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. కార్యక్రమానికి జన విజ్ఞాన వేదిక జాతీయ కార్యదర్శి జంపా కష్ణమోహన్, సమతా రాష్ట్ర మహిళా విభాగం గౌరవాధ్యక్షురాలు జి నిర్మల రాణి, అధ్యక్షులు సమత, ప్రధాన కార్యదర్శి డాక్టర్ అరుణలు సంధానకర్తలుగా వ్యవహరించారు. ఈ సందర్భంగా డాక్టర్ బ్రహ్మారెడ్డి మాట్లాడుతూ రానున్న రోజులు మహిళలకు పెద్ద సవాలుగా మారుతున్నాయన్నారు. ధైర్యం, పట్టుదల, మేధాశక్తి, విజ్ఞానంపై నేటి మహిళ అవగాహన కలిగి ఉండాలన్నారు. తమ హక్కులను ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ, వాటిని పొందుతూ, సమాజంలో తమ చుట్టూ జరుగుతున్న పరిస్థితులను గమనించి ఎదిరించి ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. దేశంలో మహిళలు పెద్దఎత్తున అజ్ఞానం మూఢనమ్మకాల్లోకి బలవంతంగా నెట్టివేయబడుతున్నారని, జ్ఞాన సముపార్జనతో వాటి నుండి బయటపడవచ్చని తెలిపారు. తెలుసుకోవాలన్న ఉత్సాహం మహిళల్లో పెరగాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో కార్యదర్శి వర్గ సభ్యులు మీనా కుమారి, కొండమ్మ, ఎల్.సుజాత, కష్ణవేణి, శివ పార్వతి, ప్రమీలారాణి,వీణ, రామలీల పాల్గొన్నారు.

తిరుమల హాస్పిటల్‌ను ప్రారంభిస్తున్న డాక్టర్ జగదీష్

ఘనంగా తిరుమల హాస్పిటల్ ప్రారంభం

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

స్థానిక సుందరయ్యభవన్ రోడ్డులో కొత్తగా ఏర్పాటు చేసిన తిరుమల మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్‌ను శనివారం బర్డ్స్ హాస్పిటల్ మాజీ డైరెక్టర్ డాక్టర్ గుడారు జగదీష్ లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ జగదీష్ మాట్లాడుతూ బర్డ్స్ హాస్పిటల్‌లో నాలుగు సంవత్సరాల పాటు పని చేసిన డాక్టర్ సునీల్ హాస్పిటల్‌ను ప్రారంభించటం సంతోషంగా ఉందన్నారు. ఆర్థోపెడిక్ రంగంలో నిష్ణాతులైన డాక్టర్ సునీల్ తుంటి, మోకాలు ఆపరేషన్‌తో పాటు అన్ని రకాల ఎముకలకు సంబంధించిన వైద్యాన్ని అద్భుతంగా అందిస్తారన్నారు. అత్యాధునిక వసతులతో కూడిన ఆపరేషన్ థియేటర్ .5 పడకల ఐసియు విభాగం, 20 బెడ్లతో కూడిన హాస్పిటల్‌ను ఏర్పాటు చేయటం మంచి పరిణామమన్నారు. తక్కువ ఖర్చుతో మంచి వైదాన్ని అందించి వైద్యవత్తిని సేవాగుణంగా భావించే డాక్టర్ సునీల్ హాస్పిటల్ మరింత అభివద్ధి పథంలోకి నడిపించాలని ఆకాంక్షించారు. డాక్టర్ సునీల్ మాట్లాడుతూ ఆర్థోపెడిక్తో పాటుగా కంటి వైద్యవిభాగాన్ని కూడా హాస్పిటల్లో ఏర్పాటు చేశామన్నారు. కంటి విభాగానికి కూడా ప్రత్యేక ఆపరేషన్ థియేటర్ ఏర్పాటు చేశామన్నారు. ప్రజలు హాస్పిటల్ సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. డాక్టర్ కొంగర జ్యోతి మాట్లాడుతూ ప్రజలు మంచి వైద్యం అందించటమే లక్ష్యంగా వైద్య వృత్తిలోకి వచ్చామన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ బి.సునీల్, డాక్టర్ కొంగర జ్యోతిలకు డాక్టర్ ఎన్.రాధాదేవి, డాక్టర్ చాపల వంశీకృష్ణ, నగరంలోని పలువురు డాక్టర్లు అభినందనలు తెలియజేశారు. కార్యక్రమంలో డాక్టర్ సునీల్ బంధువులు, స్నేహితులు పాల్గొన్నారు.

'తిరుమల'ను తలపించిన మార్కాపురం

(మొదటిపేజీ తరువాయి)

స్వామి వారిని ఊరేగించారు. ఈ ఉత్సవాన్ని తిలకించేందుకు మార్కాపురం పట్టణంతో పాటు పరిసర గ్రామాల ప్రజలే కాకుండా పొరుగు జిల్లాల నుంచి కూడా జనం తరలిరావడం విశేషం. రాత్రి ఏడు గంటలకు ప్రారంభమైన వెండి రథోత్సవం 8:30 గంటల వరకు సాగింది. ఈ సందర్భంగా తరలివచ్చిన జనంతో మార్కాపురంలోని నాలుగు మండపాల చుట్టూ ప్రధాన వీధులన్నీ వేలాది మంది జనంతో నిండిపోయింది. తరలిచ్చిన జనాలకు పలువురు దాతలు అల్పాహారం, అన్నదానం వంటి కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఈ వేడుకల్లో రాష్ట్ర మున్సిపల్ శాఖ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్, మార్కాపురం ఎమ్మెల్యే కుందురు నాగార్జునరెడ్డి, గిద్దలూరు ఎమ్మెల్యే అన్నా వెంకటరాంబాబు, వైసిపి జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే జంకె వెంకటరెడ్డిలతో పాటు పలువురు ప్రముఖులు, అధికారులు పాల్గొని స్వామివారి సేవలో తరించారు.



రథోత్సవంలో పాల్గొన్న మంత్రి సురేష్, ఎమ్మెల్యే నాగార్జునరెడ్డి

రథోత్సవంలో పాల్గొన్న మంత్రి సురేష్

భక్తులకు భోజనం పెడుతున్న దృశ్యం

ఇంటింటికీ ఉచితంగా రేషన్ బియ్యం

డిఎస్ఓ ఉదయ్‌భాస్కర్

ప్రజాశక్తి-పొదిలి

ప్రతి పేదవాడి ఇంటింటికీ రేషన్ బియ్యం ఉచితంగా అందించడమే ప్రభుత్వ లక్ష్యమని జిల్లా పౌరసరఫరాల అధికారి ఉదయ్‌భాస్కర్ అన్నారు. శనివారం స్థానిక తాహశీల్దార్ కార్యాలయంలో ప్రజా పంపిణీ వ్యవస్థపై జరిగిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎండిఓ ఆపరేటర్లు సమర్ధవంతంగా, పారదర్శకంగా పనిచేస్తేనే ఈ లక్ష్యం నెరవేరుతుందని అన్నారు. వారి కర్తవ్యాన్ని గుర్తుచేసేందుకు తాను జిల్లాలోని అన్ని మండలాలను సందర్శిస్తున్నట్లు తెలిపారు. ఈ

మాట్లాడుతున్న డిఎస్ఓ ఉదయ్‌భాస్కర్

కార్యక్రమం పొదిలి నుండి ప్రారంభించానన్నారు. గ్రామస్థాయిలో రెవిన్యూ అధికారి, ఎండిఓ ఆపరేటర్, రేషన్ డీలర్ సమన్వయంతో పని చేయాలని ఆదేశించామన్నారు. ముందుగా ఆయన మర్రాపురం అడ్డరోడ్డులోని సివిల్ సప్లయి గోడౌన్‌ను సందర్శించారు. కార్యక్రమంలో దొనకొండ ఎంఎల్ఎస్ పాయింట్ ఇన్‌చార్జీ రాంనారాయణరెడ్డి, పొదిలి ఎన్‌ఫోర్స్‌మెంట్ డిటి షాజీదా, రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

చెత్త సంపద కేంద్రం ద్వారా

ఆదాయం పెంచాలి: ఎంపిడిఓ

ప్రజాశక్తి-జరుగుమల్లి

గ్రామాలలో వున్న చెత్త సంపద కేంద్రాల ద్వారా వర్మీకంపోస్టు అధికంగా తయారు చేసి.. ఆదాయ వనరుల కేంద్రంగా తయారుచేయాలని జరుగుమల్లి ఎంపిడిఓ పి.రామకృష్ణ అన్నారు. మండలంలోని దావగూడూరు, చింతలపాలెం గ్రామాలలోని చెత్త సంపద కేంద్రాలను ఆయన శనివారం తనిఖీ చేశారు. వర్మి కంపోస్టు తయారులో నాణ్యత పెంచాలని సచివాలయ కార్యదర్శులను ఆదేశించారు. చెత్త సంపద కేంద్రం పరిశుభ్రంగా వుంచాలని, షెడ్ చుట్టూ ఫెన్సింగ్ ఏర్పాటు చేయాలన్నారు. నీటి వసతి ఏర్పాటు చేయాలన్నారు. అనంతరం దావగూడూరు, చింతలపాలెం గ్రామాల సచివాలయాలను సందర్శించి ఆయుష్మాన్ భారత్ ఈకేవైసి వేగవంతం చేయాలన్నారు. కార్యక్రమంలో

చెత్త సంపద కేంద్రాన్ని పరిశీలిస్తున్న ఎంపిడిఓ రామకృష్ణ

చింతలపాలెం కార్యదర్శి కిషోర్, దావగూడూరు కార్యదర్శి పివి. నారాయణ, సచివాలయాల సిబ్బంది పాల్గొన్నారు.

దర్శి అభివృద్ధికి అందరూ సహకరించాలి

నగర పంచాయతీ ఛైర్మన్ నారపశెట్టి పిచ్చయ్య

ప్రజాశక్తి-దరిశి

దరిశి అభివృద్ధికి సభ్యులు సహకరించాలని దర్శి నగర పంచాయతీ ఛైర్మన్ నారపశెట్టి పిచ్చయ్య అన్నారు. దరిశి నగర పంచాయతీ సమావేశం నగర పంచాయతీ కార్యాలయంలో శనివారం జరిగింది. ఈ సందర్భంగా ఛైర్మన్ నారపశెట్టి పిచ్చయ్య మాట్లాడుతూ నగర పంచాయతీలో అన్ని వార్డులలో ఉన్న సమస్యలను సభ్యులు సభ దృష్టికి తీసుకొనివస్తే అవసరాలను ఉన్న నిధులు సద్వినియోగం చేస్తున్నామన్నారు. ఈ సందర్భంగా నూతనంగా వచ్చిన కమిషనర్ మహేశ్వరరావు మాట్లాడుతూ నగర పంచాయతీ అభివృద్ధిలో సభ్యులందరూ సహకరించి అభివృద్ధికి పాటుపడదామన్నారు. ఆక్రమణలు తొలగించేందుకు సభ్యులు సహకరించాలన్నారు. ప్లాస్టిక్ కవర్ల నిషేధంపై

సమావేశంలో మాట్లాడుతున్న ఛైర్మన్ పిచ్చయ్య

కూడా చర్యలు తీసుకుందామన్నారు. కార్యక్రమంలో వైస్ ఛైర్మన్లు స్టీవెన్, కోటయ్య, సభ్యులు పాల్గొన్నారు.

కారుమంచిలో అత్యాధునిక వైద్యశాల ప్రారంభం

ప్రజాశక్తి-టంగుటూరు

మండలంలోని కారుమంచిలో ఎంవి.కృష్ణారెడ్డి మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో అత్యాధునిక వసతులతో ఏర్పాటుచేసిన ఎంవి కృష్ణారెడ్డి మెమోరియల్ హాస్పిటల్‌ను శనివారం ప్రారంభించారు. ఈ ప్రారంభోత్సవానికి పలువురు ప్రముఖులు శనివారం కారుమంచి గ్రామానికి విచ్చేశారు. గ్రామం సమీపంలోనే రెండున్నర ఎకరాల సువిశాల ప్రదేశంలో దాదాపు రూ.7 కోట్లు పైగా వెచ్చించి ఈ ఆసుపత్రి నిర్మాణం చేపట్టారు. ఆసుపత్రి వ్యవస్థాపకుల బంధువులు గ్రామంలోని ప్రజలకు కార్పొరేట్ వైద్య సేవలు అందించడం కోసమే నిర్మించినట్లు చెబుతున్నారు. హాస్పిటల్ ప్రారంభోత్సవంలో తెలంగాణ రాష్ట్ర రాజ్యసభ సభ్యులు పార్థసారధి రెడ్డి, ఆసు

హాస్పిటల్ వ్యవస్థాపకులు శ్రీనివాసరెడ్డితో లక్ష్మణరెడ్డి

పత్రి వ్యవస్థాపకులు మాలే శ్రీనివాసరెడ్డి, గ్రామ సర్పంచ్ మన్నం శ్రీనివాస్, మాఊరు అభివృద్ధి కమిటీ అధ్యక్షులు వల్లం రెడ్డి లక్ష్మణరెడ్డి, కో ఆర్డినేటర్ బత్తుల కష్ణ పాల్గొన్నారు.

ఉచితంగా వైద్యపరీక్షలు

ప్రజాశక్తి -శింగరాయకొండ

శింగరాయకొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ద్వారా శానంపూడిలో డాక్టర్ చైతన్యకృష్ణ ఆధ్వర్యంలో శనివారం నాడు డాక్టర్ వైయస్సార్ విలేజ్ హెల్త్ క్లినిక్‌లో భాగంగా 32 మంది రోగులను పరీక్షించి వారికి ఉచితంగా మందులు అందజేశారు. నెలలో రెండు సార్లు జరుగు విలేజ్ హెల్త్ క్లినిక్‌ను ఉపయోగించుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఆరోగ్య పర్యవేక్షకుడు సయ్యద్ మసూద్ అలీ, సిహెచ్ ఓ.రవి, ఏఎన్ఎం

వైద్యపరీక్షలు చేస్తున్న డాక్టర్

సాయిశ్రీ, శ్రీనివాసులు పాల్గొన్నారు.

గ్రామోత్సవాన్ని ప్రారంభిస్తున్న మారంవెంకారెడ్డి

ఘనంగా గ్రామోత్సవం

ప్రజాశక్తి-చీమకుర్తి

స్థానిక హరిహరక్షేత్రం వద్ద ఏర్పాటు చేసిన వెంకటేశ్వరస్వామి గ్రామోత్సవాన్ని మద్దిపాడు ఏఎంసి మాజీ ఛైర్మన్ మారం వెంకారెడ్డి శనివారం ప్రారంభించారు. గ్రామోత్సవం హరిహరక్షేత్రం నుంచి పట్టణంలోని పురవీధుల గుండా నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ అర్చకులు వెంకటహరి కుమారాచార్య, గోవిందస్వాములు పాల్గొన్నారు.

వాహనదారులకు అవగాహన కల్పిస్తున్న ఎస్ఐ

హెల్మెట్ తప్పనిసరి: ఎస్ఐ

ప్రజాశక్తి-ముండ్లమూరు

ముండ్లమూరు పోలీస్‌స్టేషన్ పరిధిలోని ప్రతి వాహనదారుడూ తప్పనిసరిగా హెల్మెట్ ధరించి.. ప్రాణాలు కాపాడుకోవాలని ఎస్ఐ ఎల్ సంపత్‌కుమార్ అన్నారు. శనివారం వాహనదారులకు అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి వాహనదారుడూ హెల్మెట్ ధరించాలన్నారు. మద్యం సేవించి వాహనాలు నడపరాదని పేర్కొన్నారు. కార్యక్రమంలో రైటర్ అంజిబాబు, హెడ్ కానిస్టేబుల్ వెంకటేశ్వర్లు, కానిస్టేబులు శ్యామ్, విజయ్ పాల్గొన్నారు.

ఉపాధి పనుల కోసం గ్రామ సభలు

ప్రజాశక్తి-పెసిపల్లి

ఉపాధి పనుల కోసం శనివారం సాయంత్రం మండలంలోని పెదఇర్లపాడు గ్రామంలో గ్రామసభ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎపిఓ గడ్డం రాంబాబు మాట్లాడుతూ ఈ పథకం ద్వారా జీవనోపాధిని మెరుగుపరుచుకోవాలన్నారు. రోజుకు కనీసం రూ.250 వేతనం రావాలంటే ఎక్కువ పని గంటలు పని చేయాలన్నారు. అర్హులైయుండి జాబ్‌కార్డులు లేని వారు తమ దృష్టికి తీసుకొని రావాలన్నారు. పెండింగ్ బకాయిలుంటే తమ దృష్టికి తీసుకొని రావాలన్నారు. జాబ్‌కార్డులను ధరఖాస్తు చేసుకున్న వెంటనే అందజేస్తామన్నారు. ఈ పథకం ద్వారా 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికి పని కల్పిస్తామన్నారు. కావున ప్రతి ఒక్కరు గ్రామాల్లో పనులకు వెళ్ళాలని పిలుపునిచ్చారు. కూలీల హాజరు శాతాన్ని పెంచాలన్నారు. ఎక్కువ మందికి ఉపాధి కల్పించనున్నట్లు తెలిపారు. ఆయన వెంట బిఎఫ్‌టి వెంకటేశ్వర్లు, ఎఫ్ఎ సారెడ్డి నాగార్జున తదితరులు ఉన్నారు.

చెన్నయ్య (ఫైల్)

మాజీ కౌన్సిలర్ 'ఆకుల చెన్నయ్య' మృతి

ప్రజాశక్తి-మార్కాపురం

మార్కాపురం మున్సిపల్ మాజీ కౌన్సిలర్ ఆకుల చెన్నయ్య (65) (కత్తి చెన్నయ్య) అనారోగ్యంతో శనివారం తెల్లవారుజామున మృతి చెందారు. అనారోగ్యంతో బాధపడుతున్న చెన్నయ్యను గుంటూరులోని ఓ ప్రయివేటు వైద్యశాలలో చేర్పించినా ఫలితం లేకపోయింది. ఆయనకు భార్య, పిల్లలు ఉన్నారు. ప్రస్తుతం ఆయన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో కొనసాగుతున్నారు. ఆయన మృతిపట్ల మార్కాపురం ఎమ్మెల్యే కుందురు నాగార్జునరెడ్డి సంతాపాన్ని తెలిపారు. ఎమ్మెల్యే నాగార్జునరెడ్డి సోదరుడు కృష్ణమోహన్‌రెడ్డి మాజీ కౌన్సిలర్ చెన్నయ్య మృతదేహానికి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు.

మాట్లాడుతున్న ఆవులయ్య

కనీస వేతనం రూ.26 వేలివ్వాలి :సిఐటియు

ప్రజాశక్తి-గిద్దలూరు రూరల్

ఆశా వర్కర్లకు కనీస వేతనం రూ.26 వేలు అమలు చేయాలని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి టి.ఆవులయ్య డిమాండ్ చేశారు. మండలంలోని ఆశా వర్కర్స్ యూనియన్ మండల కమిటీ సమావేశం శనివారం స్థానిక యుటిఎఫ్ కార్యాలయంలో ఎల్.రాజమణి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా టి.ఆవులయ్య మాట్లాడుతూ ఆశావర్కర్లకు ఉద్యోగ భద్రత కల్పించాలని, రిటైర్డ్ అయిన ఆశా వర్కర్‌కి పెన్షన్, రిటైర్మెంట్ బెనిఫిట్ అమలు చేయాలని, స్కీం వర్కర్లు అందరినీ కార్మికులుగా గుర్తించాలని డిమాండ్ చేశారు. సమావేశంలో ఆశావర్కర్స్ యూనియన్ నాయకురాలు జి.విశ్రాంతమ్మ, ఓ కళ్యాణి, ఎం.సరోమి, కె.సరోజ, డి.దానమ్మ, తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ ఏపిఎంకు సన్మానం

ప్రజాశక్తి-వెలిగండ్ల

ఉత్తమ ప్రతిభ కనపరించినందుకు జనవరి 26న జిల్లా స్థాయిలో అవార్డును అందుకున్న ఏపిఎం ఎం.లక్ష్మీనారాయణను శనివారం స్థానిక వెలుగు కార్యాలయంలో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో గుడిపాటిపల్లి క్లస్టర్ సిసి ఆర్.సరళ, వైఎస్ఆర్ క్రాంతి పథకం వెలుగు సిబ్బంది, ఎఫ్‌పిఓ ఓబి సభ్యులు, సిసిలు జె.అచ్చయ్య, సునీతమ్మ, రత్నకుమారి, జప్రుల్లా పాల్గొన్నారు.

జూనియర్ సివిల్ జడ్జి కోర్టు సందర్శన

ప్రజాశక్తి-పొదిలి

స్థానిక జూనియర్ సివిల్‌జడ్జి కోర్టును శనివారం జిల్లా రెండవ అదనపు జిల్లా జడ్జి సోమశేఖర్ సందర్శించారు. ఈ సందర్భంగా స్థానిక జూనియర్ సివిల్ జడ్జి ఎస్ భార్గవి ఆధ్వర్యంలో బార్ అసోసియేషన్ సభ్యులు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం బార్ అసోసియేషన్‌తో సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ సభ్యులు, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

వరిలో సస్యరక్షణ చర్యలు అవసరం

ప్రజాశక్తి-పొదిలి

వరి పంటలో విత్తే ముందు విత్తనానికి 10 గ్రాముల సుడోమోనాస్ లేదా కార్బండిజం మూడు గ్రాములతో విత్తన శుద్ధి చేసుకుని సస్యరక్షణ చర్యలు తీసుకోవాలని వ్యవసాయాధికారి ఎస్‌కె జైనులాబ్దిన్ అన్నారు. శనివారం మండలంలోని అన్నవరంలో పొలం బడి కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. కాండం తొలిచే పురుగు నివారణకు వరి నారు తలలు తుంచి నాటాలని తెలియజేశారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి షేక్ జైనులబ్దీన్ పాల్గొన్నారు.

కొండెపి: రైతులు వేసే శనగలో ఎరపంటగా బంతి మొక్కలు, కంచె పంటగా మేతజొన్న వేసుకోవాలని గ్రామ వ్యవసాయ సహాయకులు పి.భరత్‌కుమార్ రైతులకు సూచించారు. శనివారం నాడు కొండెపి మండలంలోని అనకర్లపూడి గ్రామంలో పొలంబడి కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఏపిసిఎన్ఎఫ్ ప్రకృతి వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.

వ్యక్తిత్వ వికాసంపై అవగాహన

ప్రజాశక్తి-శింగరాయకొండ

శింగరాయకొండ మలినేని సుశీలమ్మ మహిళా ఇంజనీరింగ్ కళాశాల ప్రాంగణంలో సుధీర్ సాంద్రచే వ్యక్తిత్వ వికాసం, నైపుణ్యతపై అవగాహన సదస్సు శనివారం నిర్వహించారు. మలినేని గ్రూప్ ఆఫ్ కాలేజెస్‌లో చదువుచున్న ఇంజనీరింగ్, ఫార్మసీ, వెటర్నరీ, ఎంబీఏ, ఎంసీఏ విద్యార్థులకు హైదరాబాద్‌కి చెందిన ప్రముఖ మనో విజ్ఞాన, ప్రేరణ నైపుణ్యులు సుధీర్ సంద్రచే అవగాహన సదస్సు నిర్వహించారు. అనంతరం కళాశాల సిబ్బంది ఆధ్వర్యంలో ఆయనను సత్కరించారు. కార్యక్రమంలో డైరెక్టర్ ఆర్ జయలక్ష్మి, కళాశాల ప్రిన్సిపాల్ ఏజికె మూర్తి, డాక్టర్ రాచకొండ శ్రీనివాసరావు, ఏఓ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

జర్నలిస్టుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది

రాష్ట్ర ప్రెస్ అకాడమీ చైర్మన్ కొమ్మినేని శ్రీనివాసరావు

ప్రజాశక్తి-వేటపాలెం

జర్నలిస్టుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర ప్రెస్ అకాడమీ చైర్మన్ కొమ్మినేని శ్రీనివాసరావు తెలిపారు. వేటపాలెంలోని సార స్వత నికేతనం (గంథాలయాన్ని) శనివారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ రాష్ట్రంలోని జర్నలిస్టులకు ఇళ్ల పట్టాల పంపిణీ ప్రభుత్వ పరిశీలనలో ఉందన్నారు. జర్నలిస్టులకు ప్రభుత్వం హెల్త్ ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించనున్నట్లు తెలిపారు. పరిశోధకులకు కేర్ ఆఫ్ అడ్రస్‌గా వేటపాలెం గ్రంథాలయం ఉందన్నారు. 100 ఏళ్ల చరిత్ర కలిగిన వేటపాలెం గ్రంథాలయాన్ని తాను సందర్శించడం ఎంతో

గాంధీజీ చేతి కర్రను పరిశీలిస్తున్న ప్రెస్అకాడమీ చైర్మన్

ఆనందంగా ఉందన్నారు. భావితరాల పిల్లల భవిష్యత్తు కోసం గ్రంథాలయాలు ఎంతో అవసరమని చెప్పారు. వేటపాలెం గ్రంథాలయ అభివద్ధి కోసం ముఖ్యమంత్రి వైఎస్‌ఆర్‌లైఫ్ టైం అవార్డు క్రింద రూ.10 లక్షలు ఇచ్చినట్లు తెలిపారు. అనంతరం ఆంధ్రప్రదేశ్ ప్రజా తీర్పు, ఆంధ్రప్రదేశ్ శాసనసభ సామాజిక వర్గాలు, తెలంగాణా ఆవిర్భావ పాత్ర దారులు, సూత్రదారులు అనే అంశాలపై చైర్మన్ రచించిన పుస్తకాలను గ్రంథాలయానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పౌర సంబంధాల అధికారి టి.మోహన్‌రాజు, లైబ్రరీ సెక్రటరీ కె.వెంకటేశ్వర్లు ,కె.శ్రీనివాసులు, సిబ్బంది శ్రీవల్లి, పద్మజ, శాంతారావు తదితరులు పాల్గొన్నారు.

మహిళలకు కుట్టు మిషన్లు పంపిణీ

ప్రజాశక్తి-పర్చూరు

దిశ ఫౌండేషన్ చైర్మన్ జక్కిరెడ్డి సుబ్బాయమ్మ ఆధ్వర్యంలో మమిళలకు కుట్టుమిషన్లు శనివారం పంపిణీ చేశారు. వైసిపి పర్చూరు నియోజకవర్గ ఇన్‌ఛార్జి ఆమంచి కృష్ణమోహన్, ఎమ్మెల్సీ పోతుల సునీత మహిళలకు కుట్టు మిషన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమంచి కృష్ణ మోహన్ మాట్లాడుతూ మహిళలు ఆర్థిక స్వాలంబనకు కుట్టు మిషన్లు దోహద పడతాయన్నారు. ఎమ్మెల్సీ పోతుల సునీత మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన మోహన్‌రెడ్డి మహిళల కోసం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ఎంతో చేయూతని స్తున్నాయన్నారు. కుట్టు మిషన్లను వినియోగించుకొని మహిళలు ఆర్థికంగా ఎదగాలని కోరారు. కార్యక్రమంలో ఎఎంసి చైర్మన్ జువ్వా శివరాంప్రసాద్, వైసిపి మండల కన్వీనర్ కఠారి అప్పారావు, కోట హరిబాబు, ఉప సర్పంచి గాదె సురేష్, ప్రత్తిపాడు ఎంపిపి నాగిరెడ్డి, గొల్లపూడి సర్పంచి వై.రామకృష్ణ, కారంచేడు మండల ఉపాధ్యక్షుడు యార్లగడ్డ సుబ్బారావు, దేవరపల్లి ఉప సర్పంచి తోకట కృష్ణమోహన్, కోట శ్రీనివాసరావు, డి.రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

కుట్టుమిషన్లు అందజేస్తునన ఆమంచి, ఎమ్మెల్సీ సునీత

జశ్వంత్ కుటుంబ సభ్యులకు పరామర్శ

నూతలపాడు గ్రామానికి చెందిన ఎన్నారై ఆకుల జశ్వంత్ ఆపార్టుమెంట్ పైనుంచి ప్రమాద వశాత్తు జారీపడటంతో శుక్రవారం మృతిచెందాడు. ఈ విషయం గురించి వైసిపి పర్చూరు నియోజక వర్గ ఇన్‌ఛార్జి ఆమంచి కృష్ణమోహన్ జశ్వంత్ కుటుంబ సభ్యులను పరామర్శించారు.

'చేదోడు' దరఖాస్తులకు గడువు పెంచాలి

ప్రజాశక్తి- సంతమాగులూరు

జగనన్న చేదోడు పథకానికి దరఖాస్తు చేసుకొనేందుకు గడువు పొడిగించాలని మండల పరిధిలోని ఏల్చూరు , సంతమాగులూరు, కొమ్మలపాడు, వెల్లలచెరువు, మక్కెన వారిపాలెం గ్రామాలకు లబ్ధిదారులు కోరుతున్నారు. జగనన్న చేదోడు పథకానికి దరఖాస్తు చేసుకొనేందుకు శుక్రవారంలో గడువు ముసింది. అయితే అర్హత కలిగిన పలువురు దరఖాస్తు చేసుకోలేక పోయారు. దరఖాస్తు చేసుకొనేంఉదకు లేబర్ సర్టిఫికెట్, ఆదాయం, కుల ధ్రువీకరణ, పత్రాలు అవరం. పత్రాలు కోసం దరఖాస్తు చేసుకున్న సకాలంలో రాకపోవడంతో వారు దరఖాస్తు చేసుకోలేక పోయారు. ఈ నేపథ్యంలో దరఖాస్తు చేసు కొనేందుకు గడువు పొడగించాలని వారు కోరుతున్నారు

గృహ నిర్మాణాలను పరిశీలిస్తున్న జేసీ శ్రీనివాసులు

గృహ నిర్మాణాలపై అవగాహన కల్పించాలి : జేసీ

ప్రజావక్తి వేటపాలెం

గృహ నిర్మాణాల పట్ల లబ్ధిదారులకు సంపూర్ణ అవగాహన కల్పించాలని జేసీ కె.శ్రీనివాసులు తెలిపారు. వేటపాలెం మండలం చల్లారెడ్డిపాలెం పంచాయతీలోని కొణిజేటినగర్ జగనన్నకాలనీని జేసీ శనివారం సందర్శించారు. 16 మంది లబ్ధి దారులు నిర్మాణాలు ప్రారంభించక పోవడానిన గురించి వివరాలను అడిగితెలుసుకొన్నారు.వెలుగు పథకం ద్వారా గృహ నిర్మాణాలకు రుణం తీసుకొని లోన్ తమ సొంతానికి వినియోగించుకున్నట్లు అధికారులు జేసీకి వివరించారు. ఈ కార్యక్రమం లో హౌసింగ్ పీడీ ప్రసాద్, డిఇ గోవింద్‌రెడ్డి, తహాశీల్దారు గరిక మహేశ్వరి, ఎంపిడిఒ శర్మ, వెలుగు ఎపిఎం బి.శ్రీనివాసరావు, హౌసింగ్ ఎఇ సుబ్బారావు, ఎపిఒ వి.సుధా రాణి, పంచాయతీ సెక్రటరీలు కె.శివలీల, టి.వెంకటేశ్వరరావు, ఎం. శ్రీనివాసరావు పాల్గొన్నారు.

భట్టిప్రోలు : హౌసింగ్ డేలో భాగంగా మండల ప్రజాప్రతినిధులు, అధి కారులు ఐలవరం గ్రామంలోని జగన్న కాలనీ 1,2,3 లేఅవుట్లను శనివారం సదర్శించారు. ఈ సంద ర్భంగా నిర్మాణంలోనున్న గృహాలను పరిశీలించారు. గృహ నిర్మాణాలు వేగవంతంగా పూర్తి చేయాలని లబ్ధిదారులకు సూచించారు. అనంతరం నాలుగు గహాలకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గృహ నిర్మాణాలు పూర్తి చేసుకున్న వారికి వెంటనే బిల్లులు మంజూరు చేస్త్యున్నట్లు తెలిపారు. గృహ నిర్మానాలకు లబ్ధిదారులుకు అధికారులు అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి హనుమంతరావు, ఎంపిపి లలితకుమారి, గ్రామ సర్పంచి మాచర్ల కొటేశ్వరరావు, ఎంపిటిసి మురుగుడు శ్రీనివాసరావు,హౌసింగ్ ఎఇ సౌమ్య, కార్యదర్శి రమాదేవి, నాయకులు మల్లేశ్వం ౕరావు,హేమ సుందరరావు పాల్గొన్నారు.

విపత్తులను ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలి

బాపట్ల విస్తరణ శిక్షణా కేంద్రం ప్రిన్సిపల్ శ్రీనివాసరెడ్డి

ప్రజాశక్తి-వేటపాలెం

విపత్తులను ఎదుర్కొనేందుకు ఆపద మిత్రలు ఎప్పుడూ సిద్ధంగా ఉండాలని బాపట్ల విస్తరణ శిక్షణా కేంద్రం ప్రిన్సిపల్ కె.శ్రీనివాసరెడ్డి తెలిపారు. వేటపాలెం మండలం అక్కాయపాలెం పంచాయతీ పరిధిలోని రామాపురంలో నిర్వహిస్తున్న శిక్షణను క్షేత్రస్థాయిలో శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా శ్రీనివాసరెడ్డి కేంద్ర, రాష్ట్రప్రభుత్వాల ఆదేశం మేరకు ప్రకృతి వైపరీత్యాల నిర్వహణకు ఎపిఎస్‌డిఎంఎ,ఎపిఎస్ఐఆర్‌డి పిఆర్ ఆధ్వర్యంలో బాపట్ల విస్తరణ శిక్షణా కేంద్రంలో ఈనెల 19 నుంచి 30 వరకూ 12 రోజులపాటు 8వ బ్యాచ్ ఆపద మిత్ర శిక్షణా తరగతులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా పిఆర్ఐ టెక్నిక్స్, సోషల్ మ్యాపింగ్, విపత్తుల నిర్వహణకు ముందు, విపత్తు సమయంలో చేపట్టాల్సిన చర్యలు, డిసాస్టర్ ప్రిపేర్డ్‌నెస్‌ప్లాన్ తయారీపై అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. ఎపిఎస్‌డిఎంఎ, ఇటిసి శిక్షణా తరగతులకు విచ్చేసిన ఆపద మిత్ర వాలంటీర్లు సముద్రంలో గల్లంతైన వారి కోసం చేపట్టాల్సిన గాలింపు చర్యలపై అవహన కల్పించారు. ఆంధ్రప్రదేశ్‌లో 5,400 మందికి, బాపట్ల జిల్లాలో 300 మందికి 21 ప్రభుత్వ శాఖలతో అధికారులతో శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. వాడరేవు, మోటుపల్లి,హైదర్‌పేట, చేబ్రోలు ప్రాంతాల్లో ఈ శిక్షణా తరగతులు నిర్వహించినట్లు చెప్పారు. ఈకార్యక్రమంలో చైర్మన్ బిఎస్. నారాయణబట్టు, బాపట్ల ఫైర్ ఆఫీసర్ వై.వెంకటేశ్వరరావు, చీరాల అసిస్టెంట్ ఫైర్ ఆఫీసర్ రామకృష్ణ, పవన్‌కుమార్, ఐఆర్‌సిఎస్ అధికారులు సత్యబాబు, ఎ.గోపికృష్ణ, డిసిఒ వి.తిరుమలాదేవి, ఎంపిడిఒ శర్మ, ఇఒఆర్‌డి కె.శ్రీనివాసరావు,ఎపిఎం బి.శ్రీనివాసులు, మత్స్యశాఖ ఏడీ కృష్ణకిషోర్, ఐఆర్‌సిఎస్ ట్రైనర్ డి.ఇమానియేల్, ప్రత్యేకాధికారి ఐ.కాశీవిశ్వనాథం, ఎఫ్ఎఫ్‌పిఒ తిరుమలరావు, పంచాయతీ సెక్రటరీ పూర్ణకుమారి పాల్గొన్నారు.

మాట్లాడుతున్న శ్రీనివాసరావు

సిసి రోడ్డు నిర్మాణానికి శంకు స్థాపన చేస్తున్న సర్పంచి

సిసిరోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన

ప్రజాశక్తి-రేపల్లె

గడప గడపకూ మనప్రభుత్వం కార్యక్రమం ద్వారా గుర్తించిన సమస్యల పరిష్కారానికి ప్రత్యేక దష్టిసారించినట్లు సర్పంచి, ఫోరం మండల అధ్యక్షుడు మండలి అంజయ్య తెలిపారు. మండల పరిధిలోని కైతేపల్లి లో రూ.20లక్షలతో నిర్మిస్తున్న సిసి రోడ్ల నిర్మాణానికి శనివారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా అంజయ్య మాట్లాడుతూ ప్రజల సమస్యలు పరిష్కరించేందుకే రాష్ట్ర ప్రభుత్వం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహిస్తోందన్నారు. గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం ద్వారా రూ.20 లక్షలు మంజూరైనట్లు తెలిపారు. ఈ నిధులతో మూడు సిసి రోడ్లు నిర్మించనున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఇన్‌ఛార్జి డిఒ మల్లికార్జునరావు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు ఆటల పోటీలు

ప్రజాశక్తి-వేటపాలెం

స్థానిక సెయింట్ ఆన్స్ ఇంజినీరింగ్ కళాశాలలో ఐఇటిఐ ఆధ్వర్యంలో విద్యార్థులకు వివిధ కేటగిరిల ఫోటీలు నిర్వహించినట్లు సెక్రటరీ వనమా రామకృష్ణరావు శనివారం ఓ ప్రకటనలో తెలిపారు.ది ఇనిస్టిట్యూషన్ ఆఫ్ ఎలక్ట్రానిక్స్ అండ్ టెలికమ్యూనికేషన్స్ ఇంజినీరింగ్ స్టూడెంట్ చాప్టర్ ఆధ్వర్యంలో టెక్‌క్రాంతి-2023 సవందర్భంగా ఈ పోటీలు నిర్వహించినట్లు ఆయన పేర్కొన్నారు. ఇంజినీరింగ్ మూడు,నాలుగు సంవత్సారాలు చదువుతున్న విద్యార్థులకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్, టెక్నికల్‌క్విజ్,ప్రాజెక్ట్ ఎక్స్‌పోలలో పోటీలు నిర్వహించినట్లు ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ శ్రీమంతుల లక్ష్మణరావు, ఇన్‌ఛార్జి ప్రిన్సిపాల్ కె.జగదీశ్‌బాబు,డివిఎన్.సుకన్య పాల్గొన్నారు.

నిత్యావవరాలు అందజేస్తున్న ఫౌండేషన్ సభ్యులు

నిత్యావసరాలు అందజేత

ప్రజాశక్తిభట్టిప్రోలు

కొల్లూరు మండలం తోకలవానిపాలెం గ్రామంలో ఇటుక బట్టి పరిశ్రమలో పని చేస్తున్న కూలీల పూరి పాకలు ఇటీవల విద్యుత్ షార్టుషార్ర్యూట్ కారణంగా పూర్తి కాలిపోయాయి. కూలీలు సర్వం కోల్పోయి కట్టుబట్టలతో నిలిచారు. అందులో భాగంగా బాధితులకు సహదయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో దుస్తులు,నిత్యావసర సరుకులు,బియ్యం,కూరగాయలు శనివారం అందజేశారు. బాపట్ల జిల్లా ఇన్‌ఛార్జి లేబర్ అధికారి డి.శివప్రసాద్, తహశీల్దారు శ్రీనివాసరావు, తోకలవానిపాలెం,పోతార్లంక గ్రామ సర్పంచులు టి.కష్ణమోహన్, రంగారావు, సిపిఎం కొల్లూరు,భట్టిప్రోలు మండల కార్యదర్సులు టి.సురేష్, జి.సుధాకర్ చేతులమీదుగా బాధితులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ ప్రతినిధులు కె.రామకృష్ణ, విజయలక్ష్మి, ఇటుకల బట్టి యజమానులు కష్ణారెడ్డి, పరందామి రెడ్డి పాల్గొన్నారు.

సబ్‌కలెక్టర్‌ను పరామర్శించిన కలెక్టర్

టిప్పర్ డ్రైవర్‌పై కేసు నమోదుకు ఆదేశాలు

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

మార్కాపురం సబ్ కలెక్టర్ సేతు మాధవన్‌ను కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్, సంయుక్త కలెక్టర్ ఎం.అభిషిక్త్ కిషోర్ పరామర్శించారు. మార్కాపురం సబ్ కలెక్టర్ సేతు మాధవన్ ప్రయాణిస్తున్న వాహనానికి శనివారం ప్రమాదం జరిగింది. కలెక్టరేట్‌లో జరిగే ఒక సమావేశానికి హాజరయ్యేందుకు మార్కాపురం నుంచి బయలుదేరి వస్తుండగా పొదిలి - చీమకుర్తి మధ్యలో ఉప్పలపాడు సమీపంలో వీరి వాహనాన్ని ఒక టిప్పర్ ఢీ కొట్టింది. సీటు బెల్ట్ పెట్టుకోవడంతో ఈ ప్రమాదంలో సబ్ కలెక్టర్‌కి స్వల్ప గాయాలయ్యాయి. వాహన డ్రైవర్ జాన్ బాషా, సిసి మహబూబ్ బాషా, దఫేదార్ బెన్హర్ బాబు గాయపడ్డారు. వీరిని చీమకుర్తిలోని సామాజిక ఆరోగ్య కేంద్రానికి తరలించి ప్రాథమిక చికిత్స అందించారు. సబ్ కలెక్టర్ పూర్తిగా కోలుకోగా, మిగిలిన ముగ్గురిని మెరుగైన వైద్యం కోసం ఒంగోలు ప్రభుత్వ సర్వజన వైద్యశాలకు తరలించారు. జిజిహెచ్‌లో చికిత్స పొందుతున్న వీరిని కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్, సంయుక్త కలెక్టర్ ఎం.అభిషిక్త్ కిషోర్ పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితిపై కలెక్టర్ ఆరా తీశారు. బాధితులకు ప్రాణాపాయం ఏమీ లేదని, డ్రైవర్ బాషా చేతులకు, దఫేదార్ బెన్హర్ కంటికి తీవ్ర గాయాలయ్యాయని వైద్యులు కలెక్టర్‌కి వివరించారు. అన్ని పరీక్షలు చేసి వైద్యం అందిస్తున్నామని డాక్టర్లు చెప్పగా, మెరుగైన వైద్యం అందించాలని కలెక్టర్ ఆదేశించారు. నిర్లక్ష్యంగా వాహనం నడిపిన టిప్పర్ డ్రైవర్‌పై కేసు నమోదు చేసి, చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని పోలీసులను ఆదేశించినట్లు కలెక్టర్ దినేష్ కుమార్ తెలిపారు. కలెక్టర్, జెసి వెంట ఒంగోలు ఆర్డీవో విశ్వేశ్వరరావు, ఒంగోలు తహశీల్దారు పి.మురళి, ఇతర అధికారులు ఉన్నారు.

క్షతగాత్రుడిని పరామర్శిస్తున్న కలెక్టర్, జేసీ

ప్రభుత్వ భవనాలను ప్రారంభిస్తున్న మంత్రి సురేష్

సచివాలయం, ఆర్‌బికె ప్రారంభం

ప్రజాశక్తి-పెద్దారవీడు

పెద్దారవీడులో రూ.40 లక్షలతో నిర్మించిన సచివాలయం, రూ.20 లక్షలతో నిర్మించిన రైతు భరోసా కేంద్రాలను రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ శనివారం ప్రారంభించారు. పెద్దారవీడుకు గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా వచ్చిన మంత్రి సురేష్ ముందుగా వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాల వేసి.. నివాళులర్పించారు. అనంతరం వైయస్సార్ సంచార పశు ఆరోగ్య సేవ వాహనంను ప్రారంభించారు. అనంతరం అధికారులు సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, పార్టీ నాయకులతో కలిసి ప్రతి గడపకూ తిరిగి వద్ధులను, మహిళలను ఆప్యాయంగా పలకరించారు. మూడేళ్లలో ప్రభుత్వం చేసిన వివిధ సంక్షేమ పథకాల ద్వారా ఆయా కుటుంబాలకు చేసిన లబ్ధిని తెలియజేసే పత్రాలను అందజేశారు. కార్యక్రమంలో యర్రగొండపాలెం మార్కెట్ యార్డ్ చైర్మన్ ఉడుముల శ్రీనివాసరెడ్డి, మండల కన్వీనర్ పాలిరెడ్డి క్రిష్ణారెడ్డి, ఎంపీపీ బెజవాడ పెద్దగురవయ్య, ఎంపిడిఓ బివిఎన్. సాయికుమార్, జిల్లా వ్యవసాయ జెడి.శ్రీనివాసులు, ఎంపిడిఓ రాజ్‌కుమార్, తహశీల్దార్ వెంకటకష్ణారెడ్డి, వ్యవసాయ అధికారి బుజ్జిబాయి, ఉద్యానవన శాఖ అధికారి ఆదిరెడ్డి, ఏపీఓ సాంబశివరావు, ఏపీఎం శ్రీనివాసులు, విద్యుత్ ఏఇ రమేష్, పశువైద్య అధికారి బాలునాయక్, జడ్‌పిటిసి ఏరువ చలమారెడ్డి, సర్పంచ్ దుగ్గెం చెన్నమ్మ, ఎంపీటీసీ గొట్టం రాజ నారాయణమ్మ, యర్రగొండపాలెం మార్కెట్ యార్డ్ వైస్‌చైర్మన్ దూదేకుల కాశయ్య, నియోజకవర్గ సోషల్ మీడియా కన్వీనర్ ఒద్దుల లక్ష్మిరెడ్డి పాల్గొన్నారు.

పులి సంచారం లేదు..

స్పష్టం చేసిన ఫారెస్ట్ అధికారులు

ప్రజాశక్తి-అర్ధవీడు

మండలంలోని వెలగలపాయ గ్రామ బీట్‌లో గత మూడు రోజులుగా వెలగలపాయ అటవీ ప్రాంతంలో పెద్దపులి సంచరిస్తుందనే ప్రచారం అవాస్తవమని, గత మూడు రోజుల్లో ఈ ప్రాంతంలో పులి సంచారం లేదని అటవీ శాఖ అధికారులు స్పష్టం చేశారు. శనివారం మండలంలోని వెలగలపాయ గ్రామ ప్రజలను అటవీ అధికారులు విచారించారు. గత మూడు రోజులుగా తమ గ్రామం చుట్టుపక్కల పరిసరాలలో ఎటువంటి పులి ఆనవాళ్లు కనిపించలేదని గ్రామస్తులు చెప్పారు. పులి కనిపిస్తే వెంటనే తమకు తెలియజేయాలని అధికారులు తెలిపారు. ఇద్దరు ప్రొటెక్షన్ వాచర్లను అటవీ సరిహద్దు వెంట గస్తీ నిర్వహించటానికి పెట్టామన్నారు. గ్రామస్తులెవరూ భయపడాల్సిన అవసరం లేదన్నారు. ఒక వేళ పులి కనిపిస్తే.. తమకు సమాచారం ఇవ్వాలని, వెంటనే ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. కార్యక్రమంలో తురిమెల్ల అటవీ శాఖధికారి మధు ప్రియాంక, ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ మండే నాయక్, వెలగలపాయ బీట్ ఆఫీసర్ రాజేష్, అబ్బుల్ గఫార్ పాల్గొన్నారు.

గ్రామస్తులతో మాట్లాడుతున్న అటవీశాఖ అధికారులు

ఎన్నికలకు సమాయత్తం

అధికార వైసిపి, ప్రతిపక్ష టిడిపి నేతలు ఎన్నికలకు సమాయత్తం అవుతున్నారు. ఇప్పటికే బాపట్ల జిల్లాలో రెండు పార్టీల తరపున ఎన్నికల బరిలో నిలిచే అభ్యర్థులను దాదాపు ఖరారు చేశారు. ఇప్పటికే వైసిపి ఎమ్మెల్యేలు, పార్టీ ఇన్‌ఛార్జిలు గడపగడపకూ ప్రభుత్వం కార్యక్రమంలో ప్రజలను కలుస్తున్నారు. తెలుగుదేశం పార్టీ నేతలు 'ఇదేం ఖర్మ మన రాష్టానికి..' కార్యక్రమం ద్వారా ప్రజల్లోకి వెళుతున్నారు. ఈ సందర్భంగా అధికార, ప్రతిపక్ష నేతల మధ్య పలు అంశాలపై వాడివేడి చర్చలు చోటు చేసుకుంటున్నాయి. రాజకీయ వేడి మొదలైంది.

బాపట్లలోని ఆచార్య ఎన్‌జి రంగా విశ్వవిద్యాలయం వ్యవసాయ కళాశాల ప్లాటినం జూబ్లీ 75వ ఉత్సవాలు విశ్వవిద్యాలయం ఆవరణలో ఘనంగా జరిగాయి. 75 ప్లాటినం జూబ్లీ ఉత్సవాలకు సూచికగా రూపొందించిన సావనీరును ఆవిష్కరించారు. వ్యవసాయ కళాశాల అమతోత్సవంలో 1200 మందికి పైగా పూర్వ విద్యార్థులు పాల్గొని కళాశాలతో తమకున్న అనుబంధాన్ని ఆత్మీయతను అందరితో పంచుకున్నారు. బాపట్ల వ్యవసాయ కళాశాలలో సష్టించిన బిపిటి-5204 వరి వంగడం అంతర్జాతీయ ఖ్యాతిని గడిచిందంటూ దాని ప్రత్యేకతను ప్రదర్శించారు.

74వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాల స్ఫూర్తితో జిల్లాల పురోభివద్ధికి ప్రతి ఒక్కరు కషి చేయాలని ప్రకాశం, బాపట్ల కలెక్టర్లు పిలుపునిచ్చారు. ప్రకాశం జిల్లాలో జరిగిన గణతంత్ర దినోత్సవ వేడుకల మధ్యలోనే జిల్లా ప్రజాప్రతినిధులు ఆ ప్రాంగణం నుంచి వెళ్లిపోవడం చర్చనీయాంశమైంది. సాయంత్రం కలెక్టర్ బంగళాలో జరిగిన తేనీటి విందుకు కూడా నేతలు గైర్హాజరయ్యారు. బాపట్ల జిల్లాలో తొలిసారిగా నిర్వహించిన గణతంత్ర వేడుకలు కనుల పండుగగా సాగాయి. జిల్లా ప్రగతిని చాటి చెప్పేలా శకటాల ప్రదర్శన సాగింది. జాతీయ సమైక్యత చాటి చెప్పే గేయాలకు వివిధ పాఠశాలల చిన్నారుల నత్యాలు ప్రత్యేకంగా అలరించాయి. విద్యార్థుల కోలాటం, డప్పు కళాకారుల ప్రదర్శన, విద్యార్థులు నిర్వహించిన మల్లయోధుల విన్యాసం, రోప్ విన్యాసాలు అలరించాయి. ప్రభుత్వ అభివద్ధి సంక్షేమ పథకాలను వివరిస్తూ ఏర్పాటుచేసిన స్టాల్స్ ఆకట్టుకున్నాయి.

బాపట్ల జిల్లాలోని కష్ణానది పరివాహక ప్రాంతంలో ఉన్న సుమారు 100 ఎకరాలను చింతలంక, పెదలంకలకు చెందిన పేద దళితులకు పంచాలని కోరుతూ వ్యవసాయ కార్మిక సంఘం, కౌలు రైతుసంఘం ఆధ్వర్యంలో వందలాది మంది ప్రజలు అక్కడ ఉన్న ముళ్ళకంపలను తొలగించి సదరు భూములను స్వాధీనం చేసుకున్నారు. ఆ భూమిపై హక్కులు కల్పించాలని ఎప్పటి నుంచో కోరుతున్నా.. ఫలితం లేకపోవడంతో పేదలంతా కలిసి భూమిలో పొదలు, ముల్ల కంప తొలగించారు. ఈ భూములను పేదలకు పంచాలని తాము సొసైటీగా ఏర్పడి సాగు చేసుకుంటామని అధికారులకు విన్నవించుకున్నారు.

ప్రముఖ హేతువాది, పత్రిక సంపాదకులు రావిపూడి వెంకటాద్రి 102వ ఏట మరణించారు. ఇంకొల్లు మండలం నాగండ్ల రాడికల్ హ్యూమనిస్ట్ భవన్‌లో ఆయన పార్థివదేహాన్ని అభిమానుల సందర్శనార్థం ఉంచి అనంతరం అక్కడే ఆయన అంత్యక్రియలు నిర్వహించారు.

బాధితుడికి తగిన న్యాయం చేయాలి

అంబేద్కర్ ఆశయ సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు బిళ్లాచెన్నయ్య డిమాండ్

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

కొండపి మండలం ఉప్పలపాడు ఎస్‌సి, ఎస్‌టి కేసులో అండ ఉన్న సాక్షులను బెదిరించి రాజకీయ నాయకుల అండతో పోలీసులు నిర్లక్ష్య దొరనితో వ్యవహరిస్తూ కేసుని నీరుగార్చే ప్రయత్నం చేస్తున్నారని వారిపై చర్యలు తీసుకోవాలని అంబేద్కర్ ఆశయ సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు బిళ్ళా చెన్నయ్య డిమాండ్ చేశారు. బాధితుడికి అండగా ఉండి తగిన న్యాయం చేయాలని అంబేద్కర్ ఆశయసాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు బిళ్ళ చెన్నయ్య డిమాండ్ చేసారు. బాధితునిని న్యాయం చేయాలని కోరుతూ దళిత సంఘాల నేతలు శనివారం కలెక్టరేట్ వద్ద ధర్నా చేపట్టారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గత నెల 8వ తేదీ కొండపి మండలం ఉప్పలపాడు గ్రామం లో దుద్దు జీవన్ అనే దళిత యువకుడిని పెత్తందార్ల పుట్టిన రోజు వేడుకలకు వెళ్ళి భోజనం చేస్తున్న.. సమయంలో గ్రామంలోని డాకా పిచ్చిరెడ్డి, వాకా కిరణ్ కుమార్ రెడ్డి, కూనం అశోక్ రెడ్డి, కోటా శ్రీను, యర్రగుంట రాజశేఖర్ రెడ్డి, డాకా విజయమ్మ కులం పేర దూషించి దాడి చేశారన్నారు. అడ్డు వచ్చిన కొమ్ముసాని నరసింహా రెడ్డి, పూర్ణ నాయుడు పై దాడి చేశారన్నారు. దాడి లో దుద్దు జీవన్ కి తలకి బలమైన గాయమై, చెవ్వు ఎముకకు గాయమై 18 కుట్లు పడ్డాయన్నారు. కొమ్ముసాని నరసింహా రెడ్డి తలకు గాయమై పక్షవాతం వచ్చిందని, కన్ను కూడా చూపు కనిపించటలేదన్నారు. పూర్ణ నాయుడికి తలకు బలమైన గాయమైందన్నారు. తల్లిదండ్రులు, వాళ్ళ కి అండగా ఉన్న విద్యార్థులను కేసులు పెట్టి ఉద్యోగాలు రాకుండా చేస్తామని భయభ్రాంతులకు గురిచేశారన్నారు. క్రైమ్ నెం:125/2022లో నిందితులపై ఐపిసి 307 కేసు నమోదు ఏయండా ఐపిఎస్ 326 పెట్టి పోలీస్ యంత్రాంగం ఉద్దేశపూర్వకంగా నిందితులకు అనుకూలంగా డిఎస్‌పి వ్యవహరిస్తున్నారన్నారు. దళితులపై దాడి జరిగిన తరువాత వారిపై వారికి మద్దతు తెలిపిన పెత్తందార్లపై కౌంటర్ కేసు పెట్టారన్నారు. నిందితులను రక్షిస్తున్న ఎస్‌సి, ఎస్‌టి డిఎస్‌పి, సిఐ, ఎస్సైలను సస్పెండ్ చేయాలన్నారు. దాడి చేసిన వారిపై ఎస్‌సి, ఎస్‌టి కేసుల నమోదు అయినా దర్శి డిఎస్‌పి అరెస్టు చేయలేదని అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో దళిత, ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

ధర్నా చేస్తున్న నాయకులు